




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 269 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 5 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :269 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 5 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

## అందుకే 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నాం: జగన్

- చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హామీ నెరవేర్చలేదన్న జగన్
- ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపణ
- రాష్ట్రవ్యాప్తంగా 'వెన్నుపోటు దినం'కు భారీ స్పందన వచ్చిందని వెల్లడి
- ప్రజల ఆవేదన, ఆగ్రహం వెల్లువెత్తిందన్న వైసీపీ అధినేత
- న్యాయం, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ



చంద్రబాబు అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా దారుణంగా మోసం చేశారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, అందుకే జూన్ 4వ తేదీని 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని జగన్ పేర్కొన్నారు. జగన్ ఈ మేరకు నేడు సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు ఏడాది పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సరిగ్గా ఏడాది క్రితం, జూన్ 4న, చంద్రబాబు ఎన్నో గొప్ప వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు, కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బదులుగా, ఆయనను నమ్మిన ప్రజలనే దగా చేశారు. ఆయన అసత్య ప్రకటనలు, విఫలమైన హామీలు, మరియు దారుణమైన వెన్నుపోటు రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశలోకి నెట్టాయి" అని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తాము 'వెన్నుపోటు దినం'కు పిలుపునిచ్చామని, దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. "ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు... అబద్ధాలు, మోసాలను చూస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మౌనంగా ఉండరనే బలమైన సందేశం ఇది" అని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన

వివరాలు 2లో..



## చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..

# 11 మంది మృతి

- ఇంతమంది వస్తారని ఊహించలేదు: తొక్కిసలాట ఘటనపై సీఎం సిద్ధరామయ్య
- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి, పలువురికి గాయాలు
- ఊహించనంత జనం వచ్చారన్న సీఎం సిద్ధరామయ్య
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటన



పెన్ పవర్ డెస్క్:బెంగళూరులో బుధవారం ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని తాము ఊహించలేకపోయామని ఆయన విచారం వ్యక్తం చేశారు. విలేకరులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, "ఈ దుర్ఘటన మా విజయోత్సాహాన్ని నీరుగార్చింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను"

వివరాలు 2లో..

## : ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రకటన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడి
- తొలి ఏడాదిలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలు అమలు చేశామని స్పష్టం
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ధీమా



జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజాసా మ్య చరిత్రలో ఒక మార్గదర్శకమైన రోజని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఈ రోజు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేవలం ప్రభుత్వ విజయం మాత్రమే కాదని, ప్రజా సేవ చేయాలనే సంకల్పానికి ప్రజలు ఇచ్చిన బలమని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు

వివరాలు 2లో..

## వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు

# అస్వస్థత



- పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిన బొత్స
- వెన్నుపోటు దినం కార్యక్రమం
- విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నేత
- వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించిన పార్టీ కార్యకర్తలు, నేతలు

వివరాలు 2లో..

## దేశంలో జనాభా లెక్కలకు ముహూర్తం ఫిక్స్...

# ఈసారి ప్రత్యేకత ఏంటంటే...!



- 2027 మార్చి 1 నుంచి దేశంలో తదుపరి జనాభా గణన
- 70 ఏళ్ల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాల సేకరణ
- జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబర్‌లోనే ప్రారంభం
- పారదర్శకత కోసమే కుల గణన అంటున్న కేంద్ర ప్రభుత్వం
- 2011 తర్వాత ఇదే మొదటి జనాభా లెక్కింపు, 2021లో కోవిడ్ వల్ల వాయిదా

భారతదేశంలో తదుపరి దేశవ్యాప్త జనాభా గణన (సెన్సస్) 2027 మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం కానుందని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈసారి సెన్సస్‌లో ఒక కీలక మార్పు చోటుచేసుకోనుంది. దాదాపు ఏడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మేరకు సెన్సస్ చట్టం, 1948, మరియు సెన్సస్ నియమాలు, 1990 ప్రకారం రెండు దశల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో

వివరాలు 2లో..

## సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు



- పవన్ కళ్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర విమర్శలు
- సనాతన ధర్మంలో విడాకులకు తావులేదని, మరి పవన్‌కు ఎలా వర్తిస్తుందని ప్రశ్న
- మూడు పెళ్లిళ్లు, విడాకుల అంశాన్ని ప్రస్తావిస్తూ నారాయణ ఘాటు వ్యాఖ్యలు
- సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్
- సనాతన ధర్మం సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే అరాచక సిద్ధాంతమని ఆరోపణ

వివరాలు 2లో..

## అణు ఒప్పందం: అమెరికా ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అసంతృప్తి

- ఇరాన్‌తో అణు ఒప్పందానికి అమెరికా మళ్లీ యత్నాలు
- ఒమన్‌లో ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు
- అమెరికా ప్రతిపాదనను విమర్శించిన ఇరాన్ ఖమేనీ
- డీల్ కుదరకపోతే ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు పెను దెబ్బ



వివరాలు 2లో..




## ఎడిటర్ వ్యూ

# అంచనాలు అందుకుందా?

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

**కొంత పరవాలేదని...**

రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

**సంక్షేమం విషయంలోనే...**

ఏడాదిలో మొదటి మూడు నెలలు తొలగించాల్సిందే. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది.

**క్యాలెండర్ ప్రకటిస్తామని...**

కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

# చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట.. 11 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

అని అన్నారు. మంగళవారంరాత్రి ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఆలస్యంగా ముగియడంతో, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఈ విజయోత్సవాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ భాగస్వామ్యంతో కూడా కొన్ని కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టామని ఆయన వివరించారు.

"ప్రజల స్పందన మా అంచనాలను మించిపోయింది. విధానసౌధ ముందు లక్షకు పైగా జనం గుమిగూడినా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. కానీ చిన్నస్వామి స్టేడియం వద్ద ఈ విషాదం సంభవించింది. క్రికెట్ అసోసియేషన్ గానీ, ప్రభుత్వం గానీ ఇంతటి పరిణామం ఊహించలేదు. స్టేడియం సామర్థ్యం 35,000 కాగా, రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చారని అంచనా. స్టేడియం సామర్థ్యానికి అనుగుణంగానే ప్రజలు వస్తారని భావించాం" అని సిద్దరామయ్య తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని ఆయన ప్రకటించారు.

**చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట.. 11 మంది మృతి**

ఈ దుర్ఘటనపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. తొక్కిసలాటలో ఎంతమంది మరణించారనే దానిపై ఇప్పుడే స్పష్టమైన సమాచారం ఇవ్వలేమని ఆయన తెలిపారు. "మృతుల వివరాలను ధృవీకరించాల్సి ఉంది. భద్రత కోసం 5,000 మందికి పైగా సిబ్బందిని ఏర్పాటు చేశాం. అయితే, అక్కడ ఉన్నది ఉత్సాహంతో ఉన్న యువత. వారిపై లాఠీఛార్జ్ చేయలేము కదా" అని డీకే శివకుమార్ అన్నారు.ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ తొక్కిసలాటలో పది మంది వరకు మృతి చెందగా, యాభై మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు

# వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) బొత్స సత్యనారాయణ బుధవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా ఆయన విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన వేదికపై మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దాంతో కార్యకర్తలు వెంటనే ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ఈ సంఘటన తాలూకు వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం ఎలా ఉందనే విషయం తెలియాల్సి ఉంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా బొత్స అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

గతంలో మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణకు స్వల్ప అస్వస్థత కారణంగానే ఇలా జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది ఆయనకు అవసరమైన చికిత్స అందిస్తున్నారని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. అనారోగ్యానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి, ఆ తర్వాత 2015లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా కొనసాగుతున్నారు. తాజాగా ఈ సంఘటనతో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. సీనియర్ వైసీపీ నాయకులు, శ్రేయోభిలాషులు ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్నారు.

## సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మంలో విడాకులకు తావులేదని, మరి పవన్ కల్యాణ్ మూడుసార్లు విడాకులు ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. ఆ లెక్కన, నాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కల్యాణ్‌ను అరెస్ట్ చేయాలని నారాయణ డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మం గురించి మాట్లాడిన అంశంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, "మూడు పెళ్లిళ్లు" అంశాన్ని తెరపైకి తెచ్చి తనపై విమర్శలు చేస్తున్నారని నారాయణ అన్నారు. తాను ఆ కోణంలో మాట్లాడలేదని, "సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా?" అని మాత్రమే ప్రశ్నించానని స్పష్టం చేశారు. "సనాతన ధర్మంలో విడాకులు లేవు. ఒకసారి పెళ్లి చేసుకున్న తర్వాత భర్త ఎంత వేధించినా, ఎంత ఏడిపించినా, ఎంతటి ఎదవ పనులు చేసినా భార్య అతనితోనే కాపురం చేయాలి. భర్తను వ్యతిరేకిస్తే పాపానికి పోతారని, భర్త చనిపోతే చితిమంటలపైన భార్యను కూడా తగలబెట్టే క్రూరమైన సారాంశం దానిది" అని నారాయణ విమర్శించారు. అలాంటి సిద్ధాంతాన్ని పవన్ కల్యాణ్ నెత్తిన పెట్టుకుని మాట్లాడుతున్నప్పుడు, విడాకులే లేని ధర్మంలో ఆయన ముగ్గురికి విడాకులు ఎలా ఇచ్చారని తాను ప్రశ్నించినట్లు తెలిపారు.పవన్ కల్యాణ్ ముగ్గురిని ఒకేసారి పెళ్లి చేసుకున్నారని తాను అనలేదని, విడాకులు తీసుకుని వివాహాలు చేసుకున్న విషయం వాస్తవమేనని, అది తనకు తెలుసని నారాయణ పేర్కొన్నారు. తాను మొదటిసారిగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నానని, సనాతన ధర్మంలో విడాకులు లేనప్పుడు అది పవన్ కల్యాణ్ కు ఎందుకు వర్తించదని అడిగినందుకే తనపై అనవసరంగా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు."సనాతన ధర్మం అనేది అరాచకమైనది. అది భారత వ్యవస్థను మొత్తం వెనక్కి తీసుకెళ్లే క్రూరమైన చర్య. అలాంటి క్రూరమైన ఫిలాసఫీని ప్రచారం చేయడం చాలా ఘోరమైనది" అని నారాయణ తీవ్రంగా విమర్శించారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని అరెస్ట్ చేయాలని పవన్ కల్యాణ్ అంటున్నారని, కానీ తాను మాత్రం సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌నే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఇది మన లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకమైన పద్ధతి అని ఆయన అభిప్రాయపడ్డారు. కాబట్టి, సనాతన ధర్మాన్ని విమర్శించే వారిని కాకుండా, దానిని సమర్థించే వారిపై చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు.

# అణు ఒప్పందం: అమెరికా ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అసంతృప్తి

- మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌తో అణు కార్యక్రమం విషయంలో ఒక అంగీకారానికి వచ్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ దిశగా ఇరు దేశాల మధ్య కీలక ముందడుగు పడింది. ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన సమావేశంలో, చర్చలను కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి. అయితే, అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి అందిన ప్రాథమిక ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ విమర్శలు గుప్పించారు. అమెరికా ప్రతిపాదన తమ దేశ ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. "దేశంలో వంద అణు విద్యుత్ కేంద్రాలు నిర్మించినా, దేశం ఆర్థికంగా పరిపుష్టి సాధించకపోతే ఆ కేంద్రాల వల్ల ప్రయోజనం ఉండదు. మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాచాల్సిన పరిస్థితి వస్తుంది" అని ఖమేనీ అన్నారు. అయినప్పటికీ, అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని ఆయన పూర్తిగా తోసిపుచ్చలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, అమెరికా చేసిన నిర్దిష్ట ప్రతిపాదనల వివరాలు మాత్రం ఇంకా అధికారికంగా వెలుగులోకి రాలేదు.

ఆక్సియోస్ అనే ఒక వార్తా వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఇరాన్ తన చుట్టుపక్కల దేశాలతో కలిసి ఒక కన్సార్టియం ఏర్పాటు చేసి యురేనియం శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అమెరికా ఒక ప్రతిపాదన చేసింది. అయితే, ఈ ప్రతిపాదన వల్ల ఇరాన్‌కు ఎంత మేరకు ప్రయోజనం చేకూరుతుంది లేదా నష్టం వాటిల్లుతుందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.ఒకవేళ ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదరకపోతే, ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇరాన్ ఆర్థిక వ్యవస్థ మరింతగా కుప్పకూలే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. మరోవైపు, ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చడానికి దారితీయవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఇరాన్ అణు ఆయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకు అమెరికా కొంతకాలంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే, మరోసారి అణు ఒప్పందం దిశగా అడుగులు వేయడానికి ట్రంప్ సర్కార్ సుముఖత చూపింది. ఇటీవల ఒమన్‌లో ఇరు దేశాల ఉన్నత స్థాయి ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు నిర్మాణాత్మకంగా, ఫలప్రదంగా ముగిశాయని అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు.

అణు ఒప్పందం కుదరని పక్షంలో సైనిక చర్యలకు కూడా వెనుకాడబోమని ట్రంప్ గతంలో హెచ్చరికలు చేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేయడానికి ఇజ్రాయెల్ కూడా సిద్ధంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ఇరాన్‌తో గతంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి 2018లో ట్రంప్ హయాంలోనే అమెరికా వైదొలగిన విషయం తెలిసిందే.

## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4

- మొదటి పేజీ తరువాయి

తొలి ఏడాదిలోనే అసాధారణ కృషి చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "రాష్ట్రంలో ఏ శాఖను పరిశీలించినా అప్పులు, అర్జీలే దర్శనమిచ్చే దుస్థితి నుంచి బాధ్యతలు స్వీకరించిన మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రతిష్ఠ, అనుభవం, కఠోర శ్రమతో మొదటి సంవత్సరంలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేసింది" అని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. "తొలి నెలలోనే రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాం. పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. రికార్డు స్థాయిలో 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించాం" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా, 20 వేల కిలోమీటర్ల రోడ్లను గుంతలు లేకుండా మరమ్మతులు చేశామని, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునఃప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చామని అన్నారు. మత్స్యకార భరోసా కింద వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచామని, సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌ను, 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, తద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని చెప్పారు. "ఇలా ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు సాగుతోంది" అని అచ్చెన్నాయుడు అన్నారు.

ప్రభుత్వ పనితీరు వల్ల నేడు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని, గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, రాత్రి వేళల్లో మహిళలు క్షేమంగా ఇళ్లకు చేరుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాలకు దూరమయ్యారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పాలనలో వినూత్నంగా 'మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్', డ్రోన్ల వినియోగం వంటి సంస్కరణలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ విజయాలన్నీ ప్రజల భాగస్వామ్యం వల్లే సాధ్యమయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై తెలుగువారి కీర్తిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేద్దాం" అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# దేశంలో జనాభా లెక్కలకు ముహూర్తం ఫిక్స్... ఈసారి ప్రత్యేకత ఏంటంటే...!

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రక్రియ ముందుగానే ప్రారంభం కానుంది. ముఖ్యంగా మంచుతో కప్పబడిన, ఏకకాలంలో గణన సాధ్యం కాని ప్రాంతాలైన లడఖ్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్ నుంచే జనాభా గణన మొదలవుతుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబర్ 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించారు. మిగిలిన దేశానికి 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు రిఫరెన్స్ తేదీగా ఉంటుంది. ఈ రిఫరెన్స్ తేదీలను వివరిస్తూ అధికారిక ప్రకటన 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌లో ప్రచురితమయ్యే అవకాశం ఉంది.కులాల వివరాలను జనాభా గణనలో చేర్చాలన్న నిర్ణయాన్ని ఏప్రిల్ 30న జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. ఈ చర్య పారదర్శకతను, జాతీయ స్థాయిలో ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. "కొన్ని రాష్ట్రాలు కుల సర్వేలను పారదర్శకంగా నిర్వహించాయి, కానీ మరికొన్ని అలా చేయలేదు. ఈ వ్యత్యాసాలు సందేహాలకు తావిచ్చాయి, సామాజిక సామరస్యానికి భంగం కలిగించే అవకాశం ఉంది" అని వైష్ణవ్ పేర్కొన్నారు.

భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. ఆ తర్వాత 2021లో జరగాల్సిన సెన్సస్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయి, 2020 ఏప్రిల్ 1 నుంచి క్షేత్రస్థాయి పనులు ప్రారంభం కావాల్సి ఉండగా, కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి కారణంగా నిరవధికంగా వాయిదా పడింది. 2011 జనాభా గణన రెండు దశల్లో జరిగింది. ఇంటింటి గణన, గృహ గణన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2010 వరకు, జనాభా లెక్కింపు ఫిబ్రవరి 2011లో జరిగాయి.రాబోయే జనాభా గణనలో కులాల వివరాలను చేర్చడం ఒక చరిత్రాత్మక పరిణామంగా పరిగణిస్తున్నారు. బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్య చివరిసారిగా సమగ్రమైన కులాల వారీ గణన జరిగింది. 2011లో యూపీఏ ప్రభుత్వం సామాజిక-ఆర్థిక కుల గణన (%ూజుజజ%) చేపట్టి, కులాల సమాచారాన్ని సేకరించినప్పటికీ, ఆ డేటాను పూర్తిగా ప్రచురించడం గానీ, ఉపయోగించడం గానీ జరగలేదు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రేజా మాట్లాడుతూ, సమాజంలో లోతుగా పాతుకుపోయిన నిర్మాణాత్మక అసమానతలను వెలికితీయడానికి, సమ్మిళిత విధానాలను రూపొందించడానికి కుల గణన చాలా అవసరమని గతంలో అభిప్రాయపడ్డారు.

# నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం, మోసపోయిన ప్రజల బాధ, నిరాశ, ప్రతిఘటనలకు అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. "ఈరోజు అణగారిన ప్రజలతో పాటు నిలబడి, ఈ నిజాన్ని వినిపించడానికి భుజం భుజం కలిపి నిలబడిన ప్రతి వైసీపీ నాయకుడికి, కార్యకర్తకు, పౌరుడికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు. న్యాయం, ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, వారి ప్రయోజనాల

కోసం తమ పోరాటం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. తమ పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని జగన్ తెలిపారు.





## గోదావరి నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం...

### ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మృతదేహం వెలికితీత..

### దేవీపట్నం ఎస్సై షరీఫ్..

**దేవీపట్నం,పెన్ పవర్,జూన్4:**
దేవీపట్నం మండలంలో గండి పోశమ్మ తల్లి ఆలయ సమీపంలో గోదావరి నదిలో మంగళవారం స్థానానికి దిగి గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం అయ్యిందని దేవీపట్నం ఎస్సై షరీఫ్ తెలిపారు.బుధవారం ఉదయం నుంచి పోలీసులు, ఎన్డిఆర్ఎఫ్,బృందాలు గోదావరి నదిలో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమయిందని ఎస్సై తెలిపారు.కాకినాడకు జిల్లా సర్పవరం గాంధీనగర్ కు చెందిన రాజు మృతదేహంగా గుర్తించినట్లు ఎస్సై షరీఫ్ తెలియజేశారు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రంపచోడవరం ఏరియా హాస్పిటల్ కి తరలించామని అన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

# ప్రతిరోజు 40 నిమిషాలు యోగా చేయండి

## ఆరోగ్యంగా జీవించండి.. ఐదు వేల మందితో గిరిజన యోగాంధ్ర

## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్







**గంగవరం, పెన్ పవర్, జూన్ 04 :**
ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు యోగా చేయడం అవసరమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. బుధవారం గంగవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సుమారు 5,100 మంది గిరిజనులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, డీఎఫ్ఓ రవీంద్ర ధామ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 200 మంది మాస్టర్ యోగా ట్రైనర్ల ద్వారా సుమారు 3000 మంది ట్రైనర్లకు యోగా శిక్షణ అందించామని, వారి ద్వారా ప్రతి సచివాలయ పరిధి లో 50 మందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అనేక రకాల శారీరక, మానసిక రుగ్మతల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో యోగా పై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నిర్వహించనున్న యోగా దినోత్సవంకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలాన్నారు. శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన భారతీయ సంపదగా పేర్కొన్నారు. ఇది మానవ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన సాధనమని, ప్రతీ పౌరుడు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలడని పేర్కొన్నారు. యోగా శిబిరానికి హాజరైనవారు తమ గ్రామాల్లో యోగా పై అవగాహన కల్పించాలని సూచించారు.ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం మాట్లాడుతూ 2014లో ప్రపంచ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రతి గ్రామానికి యోగా పరిచయం చేయడం జరుగుతోందని అన్నారు. యోగా చేసే అలవాటు ప్రజల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. రుక్మాంగదయ్య, వెలుగు ఏపీడీ దేగలయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, తాసిల్దార్లు శ్రీనివాసరావు, పి. రామకృష్ణ, బాలాజీ, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, ఎంపీడీవోలు లక్ష్మణ్ రావు, శ్రీనివాసరావు దొర, విశ్వనాథ్, విజయ , సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి వి సత్యనారాయణ, శ్రీరాములు ,నాగేశ్వరరావు, బి.ఎస్. కుమార్, కె. తిరుపతిరావు, భవాని, బి. కిషోర్, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, కూటమి నాయకులు వెంకటేశ్వర్లు దొర, సిద్దు వెలుగు సంఘాల మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న అన్నదాన భవన

# నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 4**
కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి భక్తులు వేలాది గా తరలివస్తు న్నారు. బుధవారం వేకువజామున స్వామి వారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ,ఆలయ అర్చకులు అత్యంత అద్భుతంగా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో స్వామివారి నిత్య కళ్యాణం అష్టోత్తర పూజలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి భక్తులు విరాళం అందజేశారు.రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామానికి చెందిన గిరిజాల రామకృష్ణ, దేవి,దంపతులు వారి కుటుంబ సభ్యులు 25,000 రూ,కాకినాడ, రవణయ్యపేట గ్రామానికి చెందిన అడపా వీర వెంకట సంతోష్ కుమార్,మృదుల సంతోషిని, కుటుంబ సభ్యులు 25,000 రూ, విరాళంగా అందజేస్తారు. వీరిని అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ సూపరిండెంట్ పి. రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.





### కూటమి ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే

# తక్షణమే సూపర్ సిక్స్ అమలు చేయాలి

## మాజీ మంత్రి తోట నరసింహం





**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 4:**
మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం జగ్గంపేటలో వెన్నుపోటు దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం హాజరయ్యారు. ముందుగా జగ్గంపేట శివారు కోనేటి వీధి వద్ద నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చెవిలో పువ్వులు పెట్టుకొని బయలుదేరారు. నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చాలా ఆబద్దపు హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజలు వాటిని నమ్మి ఓట్లు వేయడం జరిగిందన్నారు. అనేక రకాల అబద్దాలతో కూడిన హామీలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. వారికి దమ్ము, ధైర్యం ఉంటే ఆ హామీలను అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ లో ఫించన్ విధానం ఒకటే అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైంది అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందన్నారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. రైతాంగానికి పెట్టుబడికి 20వేలు ఇస్తామని చెప్పి మోసం చేయడం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పై కూడా సెటైర్లు వేశారు. మీరు ఏ విధంగా జగన్ కు వెన్నుపోటు పొడిచి టిడిపిలోకి వెళ్లారో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి వేరే పార్టీలోకి వెళ్లడం వెన్నుపోటు కాదా అని నెహ్రూకు చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ తోట శ్రీ రాంజీ, జగ్గంపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, టౌన్ అధ్యక్షులు కాపరపు ప్రసాద్, తోట బాబ్జి, జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు కరుటూరి వీర్రాజు, కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రఘురాం, గండేపల్లి వైసిపి మండల అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, గండేపల్లి మండల అధ్యక్షులు చలగల దొరబాబు, గోకవరం మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, రామకుర్తి మూర్తి, గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు , నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుల్ల ఏడుకొండలు, కిర్లంపూడి పార్టీ అధ్యక్షులు పెనుగాటి రాజేష్, రామకుర్తి జగాలు, సప్ప రఘు, వరుపుల సూరిబాబు, కరుటూరి శ్రీనివాస్, తోట అయ్యన్న, గుర్రం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### వీధి దీపాలు వెలుగక

# కాలనీవాసుల అవస్థలు

**ఏలూరు జూన్ 4 పెన్ పవర్:**
దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీ ప్రజలను సమస్యలు వెంటాడుతున్నాయి. పంచాయతీలో వీధి దీపాల నిర్వహణ అష్టవ్యస్తంగా తయారైంది. గత ఐదేళ్లుగా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామంలో జన హరిజనవాడతో పాటు పలు కాలనీలలో బల్బులు విరిగిపోయి స్తంభాలకు వేలాడుతున్నాయి. కొన్నిచోట్ల వైర్లకు, రాళ్లు, కర్రలు కట్టి సపోర్టుగా



ఉంచారు. వీది దీపాలు సక్రమంగా వెలగకుపోవడంతో స్థానికులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు పనులు చెల్లిస్తున్నా, గత పాలకులు ప్రజలకు కనీస అవసరాలు కల్పించడంలో విఫలమయ్యారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లగా తాను రెండు రోజుల క్రితమే బాధ్యతలు చేపట్టానని, గ్రామంలో విద్యుత్ దీపాల నిర్వహణపై దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# మేరామా యాడి పెళ్లి కానుక

## బంజారా బజరంగీ భేరి సంఘం

టీ నర్సాపురం, పెన్ పవర్ జూన్ 4 :
కృష్ణాపురం గ్రామ వాస్తవ్యులు జరభల రాము, నాగలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె ఆకాంక్ష, కు బంజారా భజరంగీ బేరీ సంఘ నాయకులు మేరమ్మ యాడి పెళ్లి కానుకను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ఆడపిల్లల్లో ఆత్మగౌరవంపెంచేటందుకు,, గ్రామ ప్రతిష్టనుపెంచేలాజీవించేటందుకు కావాల్సిన మార్గదర్శనం కలిపించుటకు మేరామా యాడి పెళ్లికానుకను సంఘం తరుపున అందిస్తున్నామని అన్నారు. సంఘ నాయకులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ పుట్టింటి పరువు ప్రతిష్టలను,మెట్టింటిగౌరవమర్యాదలను ఆడబిడ్డలే కాపాడుతారని తెలిపారు.





సంఘ నాయకులు దరావత్ రవి నాయక్ మాట్లాడుతూ బంజారాలను కాపాడుతూ సిరిసంపదలను, ఆరోగ్యాలను అందించే దేవత మేరామా యాడి పేరు మీద గ్రామం తరుపున ఆడబిడ్డలకు పెళ్లి కానుకను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో. జరబల పూర్ణయ్య, భూక్యా సర్వేశ్వరరావు. జరభల యుగంధర్, జరభల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో

## 100 బెడ్ షీట్లు కవర్లు దిండు కవర్లు అందజేత

### జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

చింతూరు, పెన్ పవర్, జూన్ 4.
చింతూరు ఆరోగ్య సామాజిక కేంద్రంలో బుధవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల బెడ్ లకు 100 బెడ్ షీట్లు కవర్లు100 పిల్లోకవర్లను ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి కి అందజేయడం జరిగింది. రోగులకు బెడ్ షీట్లు




పిల్లో కవర్స్ అందుబాటులో సరిపడా లేవని గతంలో జమాల్ ఖాన్ కు కోటిరెడ్డి విన్నవించగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి 100 బెడ్ షీట్ కవర్లు 100 పిల్లో కవర్లు తమ ట్రస్ట్ లోగో తో చేయించి అందచేశారు. గతంలో ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ ద్వారా లక్షా 50 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరును అడిగిన వెంటనే వేయించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ఆసుపత్రికి ఉపయోగపడే వాటిని అందజేయడం పట్ల సూపరిండెంట్ కోటిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాఫ్ నర్స్ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎండి జావేద్, ఎస్ కే రసూల్, మండల నాయకులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

## మొరాయించిన ఆర్టీసీ బస్సు

### బస్సు చెడిపోవటంతో రోడ్డుమీద మండుటు ఎండలో ప్రయాణికులు






సీతానగరం, పెన్ పవర్, జూన్ 04:
రాజమహేంద్రవరం చెందిన ఆర్టీసీ బస్సు సీతానగరం మండల పరిధిలో సోమవారం మొరాయించింది. రఘదేవపురం సమీపంలో హర్షవర్ధన స్కూల్ వద్ద ఇంజన్ సమస్యతో బస్సు నిలిచిపోయింది. అందులో ఉన్న దాదాపు 60 మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రఘదేవపురం మెయిన్ రోడ్డు లో బస్సు నిలిచిపోవడంతో అక్కడే ఎండలోనే ఉన్న ప్రయాణికులకు నడి రోడ్డుపై చేరారు. అసలే ఎండాకాలం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్సు నిలిచిపోయిన తర్వాత దాదాపు అరగంటకు మరో బస్సు రావడంతో ప్రయాణికులను అందులో ఎక్కించారు,ఎండాకాలం కండిషన్ లో ఉన్న బస్సులను నడిపిప్రయాణికులకు అవస్థలు తప్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రూ.161.75 కోట్లతో తాడేపల్లిగూడెం అభివృద్ధి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడి

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 4:
తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో 161. 75 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడ విరగడైంది కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంగా నియోజకవర్గంలో తాను చేపట్టిన పనులను వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను వెల్లడించారు. ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతులకు 32 కోట్ల 80 లక్షల రూపాయలు, పంచాయతీరాజ్ శాఖకు 30 కోట్ల 37 లక్షల రూపాయలు, గృహ నిర్మాణ శాఖకు రెండు కోట్ల 96 లక్షల రూపాయలు, పబ్లిక్ హెల్త్ కు మూడు కోట్ల 59 లక్ష రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్యనికి 37 కోట్ల 60 లక్షల రూపాయలు, వ్యవసాయ శాఖకు 10 కోట్ల 43 లక్షల రూపాయలు, విద్యుత్ శాఖకు 15 కోట్ల 91 లక్షల రూపాయలు, పురపాలక సంఘానికి 15 కోట్ల 96 లక్షల రూపాయలు, మేజర్ మైనర్ ఇరిగేషన్, ఎర్ర కాలువ మరమ్మతులకు 10 కోట్ల అరేంజ్ లక్ష రూపాయలు, సీఎంఆర్ఎఫ్ కింద కోటి 45 లక్షల రూపాయలు మంజూరు చేయించానని వెల్లడించారు. ఆ నిధులతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలతో పాటు పట్నంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఏ మేరకు అభివృద్ధి సాధించిందో వివరించాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారంలో ఉండగా టిడ్కో గృహాలను ఒక్కరికైనా కేటాయించారా అని ప్రశ్నించారు. అమరావతిని పక్కనపెట్టి ఏపీకి రాజధాని లేకుండా చేశారని విశాఖ రాజధాని అంటూ ఏ కార్యాలయాలను ప్రారంభించారో చెప్పాలని అన్నారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ నిమిత్తం రెండు కోట్ల రూపాయలు కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కేటాయించారని, అంతేకాకుండా బోడపాడు, గ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి 50 లక్షల రూపాయలు చొప్పున కోటి రూపాయలు కేటాయించడం పట్ల




ఎమ్మెల్యే బొలిశెట్టి కేంద్ర మంత్రి వర్మకు వర్మకు ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు రాజేంద్రప్రసాద్, అడపా ప్రసాదు, పాలూరి వెంకటేశ్వరరావు, వర్ధనపల్లి కాశి, పుల్లా బాబి తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వెన్నుపోటు దినం నిర్వహిస్తోందని, ఏదో చోట జగన్ ప్రెస్ మీట్ పెట్టడం, జైల్లో ఉన్న వారిని పరామర్శించడం, మీ అంతు చూస్తాం, మా ప్రభుత్వం వస్తుందంటూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.
చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సందర్భంగా 'పీడ విరగడయింది' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో 150 కిలోమీటర్ల మేర రూ.19 కోట్లతో రహదారులపై గుంతలను పూడ్చామని తెలిపారు. మాధవరం – అప్పారావుపేట, అప్పారావు పేట –జగన్నాధపురం, అప్పారావుపేట – వీరంపాలెం రహదారులను నిర్మించామ నారు. పడమర విప్పర్రు రోడ్డు వేసామని, అక్కడ నుంచి మరో మూడు కిలోమీటర్లు గణపవరం మండలం లో కలిసేలా రహదారి నిర్మాణానికి ఏర్పా టు చేశామని చెప్పారు. బాదంపూడి, ప్రత్తిపాడు రహదారికి నిధులు మంజూరు చేయించామని ప్రకటించారు. ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జగన్ సొంత తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడవడంతో పాటు ఎన్నికల ముందు సొంత బాబాయిని హత్య చేయించిన కేసు నడుస్తుందని అటువంటి వెన్నుపోటు దారుడు జగన్, చంద్రబాబు ప్రభుత్వం గురించి మాట్లాడడం హాస్యా స్పదంగా ఉందన్నారు. తెనాలిలో గంజాయి అమ్ము కునేవారిని రౌడీషీటర్లను జగన్ పరామర్శించారని, జగన్ పై 23 కేసులు ఉన్నాయని, మరిన్ని కేసులు వస్తాయో తెలియదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరిని భాగస్వాములను చేస్తున్నామని, మొదటగా తాను భాగస్వామినై స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. 48 గంటల్లో రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమ చేశామని చెప్పారు.

## ఇసుక త్రవ్వకాలు నిషేధ సమయంలో

# అనుమతులు ఇవ్వరాదు

### అక్రమ కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచాలి - కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 4:
జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఇసుక త్రవ్వకాల సమయంలో నిషేధిత ప్రాంతాల్లో, నిషేధిత కాలంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జిల్లా స్థాయి డి ఎల్ ఎస్ ఎ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్‌లు వద్ద ఇసుక త్రవ్వకాలు జరపరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధ సమయంలో ఇసుక త్రవ్వకాలు జరిపితే సంబంధించిన వ్యక్తులపై కేసులు నమోదు చెయ్యడం, ఆ సందర్భాల్లో సీజ్ చేసిన వాహనాలు నుంచి అపరాధ రుసుము వసూలు చెయ్యడంతో పాటు ఇసుకను స్టాక్ పాయింట్ వద్ద డంప్ చేసి ప్రభుత్వ నిర్మాణ, హౌసింగ్ పనులు నిమిత్తం వినియోగించి, ఆ మేరకు చర్య అనంతర నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ, దాడులు నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోనీ విజిలెన్స్ బృందం సభ్యులతో దాడులు తనిఖీలు నిర్వహించాల్సి ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘన చేస్తున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో సమన్వయ శాఖల అధికారులతో ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఎన్ జీ టి మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి మీమాంసకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ చేసిన ఇసుక ఎక్కడ డంప్ చేశారో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణా త్రవ్వకాలు చెందిన 19 కేసులు నమోదు చేసినట్లు, వాటిలో 10 వాటిపై మాత్రమే ఎఫ్ ఐ ఆర్ చెయ్యగా, మిగిలిన వాటికి చెందిన కేసులు నమోదు కాకపోవడంపై వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా సీజ్ చేసిన వాహనాలు నుంచి లభ్యమైన ఇసుక ఆయా డివిజన్ పరిధిలో స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా కోసం వినియోగించిన 123 వాహన చోదకులు






నుంచి 48 లక్షలు అపరాధ రుసుము వసూలు చెయ్యడం జరిగిందని అధికారులు వివరించారు.. గత వారం రోజుల్లో ఆరు వాహనాలు సీజ్ చేశామన్నారు. రెవెన్యూ, పోలీసు ఆధ్వర్యంలోనే కాకుండా ఇరిగేషన్, మైన్స్, రవాణా శాఖలు కూడా వారి వారి పరిధిలో తనిఖీలు నిర్వహించి, కేసుకు నమోదు చెయ్యాల్సి ఉంటుందన్నారు. వాటికి సంబంధించి సమగ్ర నివేదికను అందచేయాలని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన 9 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చెయ్యడం జరిగిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ ఇసుక రీచ్ నిర్వహణ, నిషేధ సమయంలో డిసిల్టేషన్ అనుమతులు, సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు వద్ద కార్యకలాపాల్లో ఎటువంటి త్రవ్వకాలు లేకుండా ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అందులో భాగంగానే సంబంధిత ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సూచనలు చెయ్యడం జరిగిందని తెలిపారు. నిబంధనలు పాటించకుండా ఇసుక త్రవ్వకాలు, రవాణా, అధిక లోడు వంటి వాటి విషయంలో కఠినంగా ఉంటామని వారికి వివరించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం

## ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్..

అడ్డతీగల ,పెన్ పవర్ ,జూన్ 04:
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల లో వెన్నుపోటు కార్యక్రమం జరిగింది. దీనికి 11 మండలాల నుండి ఆశేషంగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి , మాజీ అరకు ఎంపీ గుడ్డేటి మాధవి సీతపల్లి సెంటర్లో నిరసన తెలియజేసి,అక్కడి నుంచి ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి , మాజీ ఎంపీ మాధవి అశేష జనంతో అడ్డతీగల పురవీధుల్లో కిలోమీటర్ మేర నడుచుకుంటూ, అడ్డతీగల తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. నడిచే క్రమంలో అనంత బాబు అడుగులో అడుగు వేస్తూ ఉత్సాహంగా ప్రజల నినాదాలతో అడ్డతీగల పురవీధులు మారుమోగాయి.జనాలతో వీధులకు కిక్కిరిసాయి,తాసిల్దార్ కార్యాలయం చేరుకున్న తర్వాత హాజరైన ప్రజలను ఉద్దేశించి అనంత. ఉదయభాస్కర్ మాట్లాడారు. అనంతబాబు మాట్లాడుతూ ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు.ఇచ్చిన హామీలు ప్రకారం అమ్మ ఒడి ద్వారా ఒక్కొక్క పిల్లవాళ్ళకి సంవత్సరానికి 15000 ఇచ్చే కార్యక్రమం కానీ,మహిళలకు నేలకు 1500 ఇచ్చే కార్యక్రమం కానీ, నిరుద్యోగులకు ఉద్యోగం ఇచ్చే కార్యక్రమం కానీ,ఉద్యోగం ఇవ్వక పోతే నెలకి 3000 రూపాయలు ఇచ్చే కార్యక్రమం కానీ, మహిళలకు ఉచిత బస్సు ఇచ్చే కార్యక్రమం కానీ అమలు చేయలేదు అన్నారు.ఈ గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకి ఈ కూటమి ప్రభుత్వము ప్రజలకి ఇచ్చిన హామీలు ప్రకారం బాకీ ఉంది అని,ఈ బాకీ ఈ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆ డబ్బులు ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగాని,పేద ప్రజలనుగాని, గిరిజనులను గాని నిబంధనలు ముల్లంగించి ఇబ్బంది పెట్టాలని చూస్తే,మా ప్రభుత్వం





వచ్చిన తర్వాత వాటి మీద దర్యాప్తు చేయించి,తప్పు చేసిన అధికారులను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం అని అనంత .బాబు అన్నారు.ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనంత.బాబు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మా ప్రభుత్వ హాయంలో ఏ పేదవాడికి కూడా అన్యాయం జరక్కుండా అండగా నిలిచాం.ఈ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేయలేదు,అభివృద్ధి లేదు, వాళ్ళు చేసిన ఘనత ఏంటంటే రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్నా కొట్లలను ధ్వంసం చేశారు.చాలా చిన్న కుటుంబాలను వీధిన పడేశారు.వారి బాధ వర్ణతీతం అని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు ఏమిటంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తాం అని చెప్పారు. సంపద సృష్టించలేదు. కానీ స్థానిక ఎమ్మెల్యే మాత్రం వారి సంపద సృష్టించుకున్నారు అని విమర్శించారు. చంద్రబాబు నాయుడుకి అవకాశమిస్తే మీ రక్తాన్ని పీల్చేస్తాడని ఎన్నికల ముందే మా జగనన్న చెప్పారు. కానీ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచారని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి విమర్శించారు.మాజీ ఎంపీ గుడ్డేటి మాధవి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ రకంగా ప్రజలను మోసం చేశారో అదే రకంగా ఇప్పుడు కూడా ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడ్డారు. ఎన్నికల ముందే జగనన్న చెప్పారు చంద్రబాబు నాయుడు మాటలు నమ్మొద్దని,కానీ ప్రజలకు చిన్న ఆశ ఉండి చంద్రబాబునాయుడుకి అవకాశం ఇచ్చి మరోసారి అమాయక ప్రజలు మోసపోయారు అని మాజీ ఎంపీ మాధవి అన్నారు.ఈ కార్యక్రమంలో 11 మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సొసైటీ అధ్యక్షులు,పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు,నియోజక కమిటీ అధ్యక్షులు, జిల్లా కమిటీ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అశేషంగా హాజరయ్యారు.

# తాడిపూడి ఇసుక స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 4:**
సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు వద్ద ఎటువంటి త్రవ్వకాలు, ఆ పాయింట్స్ నుంచి ఇసుక రవాణాకు సంబంధించి ఎటువంటి అనుమతులు, అక్టోబర్ 15వ తేదీ వరకు నిషేధం అమలు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ పాయింట్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ నిషేధ సమయంలో డిసిల్టేషన్ అనుమతులు, సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు వద్ద కార్యకలాపాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిషిద్ధం అమలులో ఉన్న మేరకు అటువంటి చర్యలకి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడం, సీజ్ చేసిన వాహనాలు నుంచి అపరాధ రుసుము వసూలు చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సీజ్ చేసిన ఇసుక స్టాక్ పాయింట్ కు తరలించనున్నట్లు తెలిపారు. ఇసుక పాయింట్స్ నిర్వహించే ఏజెన్సీస్ నిబంధనలు పాటించాలని, జవాబుదారీతనం ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు.

# వెన్నుపోటు దినంలో వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీ

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 4:**
వెన్నుపోటు దినంలో భాగంగా స్థానిక వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీ బుధవారం చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి సుమారు వంద బైకులతో ర్యాలీగా ప్రత్తిపాడు





తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అధిష్టానం పిలుపుమేరకు ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. అనంతరం వినాయక కాంప్లెక్స్ వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక వైసిపి నేతలు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, కోరాడ ప్రసాద్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా ప్రత్తిపాడు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి రమణ, అనంత రమేష్, పైల విజయ్కుమార్ నడిమింటి కృష్ణ, అంకంరెడ్డి రాజా, నక్కిన శ్రీను, శిడగం సత్తిబాబు, మామిడి లక్ష్మణ్ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మలేరియా ప్రభావిత మోతుగూడెం గ్రామాలు

# పీహెచ్సీని సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి

**చింతూరు, పెన్ పవర్, జూన్ 4:**
ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి డిప్యూటీ డీఎంహెచ్‌ఓతో కలిసి పీహెచ్సీ మోతుగూడెం పరిధిలోని మలేరియా అధికంగా నమోదైన మల్లవరం, సుకుమమిడి (పివిటిజి) గ్రామాలను సందర్శించారు. మలేరియా పాజిటివ్ కేసులను పరిశీలించి, పర్యవేక్షణ, చికిత్సపై ఆదేశాలు జారీ చేశారు. పిల్లలపై దృష్టి సారించి, రక్తహీనత ఉన్నవారిని వెంటనే ఎన్ ఆర్ సి చింతూరుకు పంపించాలని సూచించారు. తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతకుముందు పీహెచ్సీ మోతుగూడెం కేంద్రాన్ని పరిశీలించి, వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని త్వరితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మలేరియా నివారణ, పోషణ రంగాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని అభినందించారు. గ్రామస్తుల నుంచి మంచినీటి కొరత, శానిటేషన్ సమస్యలు, ఎల్ ఎల్ ఐ ఎన్ ఎస్ అవసరంపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని, సంబంధిత శాఖలతో వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారి తెలిపారు. ఐసిడిఎస్ శాఖను సామ్ పిల్లల సంరక్షణపై బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు.



## అప్పు చేసిన సొమ్ము

# ఏ పథకాలకు కేటాయించారు..?

### మాజీ మంత్రి కొట్టు ప్రశ్న



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 4:**
ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పు ఏ పథకాలకు కేటాయించారని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని బుధవారం తాడేపల్లిగూడెంలో కె ఎస్ ఎన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయం వరకు వచ్చారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొట్టు మాట్లాడుతూ ఏడాది కాలంలో 1,53,000 రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పు చేశారని ఆ నిధులు ఏ పథకాలకు కేటాయించారని ప్రశ్నించారు. ఇటీవల మరల మరో వెయ్యి కోట్లు అప్పు తెచ్చారని తెలిపారు. సూపర్ సిక్స్ అని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాని అటకెకిచ్చారని, పిల్లలకు ఇచ్చిన ట్యాబులు ఏమయ్యాయో తెలియదని విమర్శించారు. పంటలు నష్టపోయినప్పుడు రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీ ఎక్కడ అని అన్నారు. అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో మూడు శాతం జీఎస్టీ తగ్గిందని తెలిపారు. మనీ సర్క్యులేషన్ ఆగిపోయిందని చెప్పారు. ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇస్తామన్న రామానాయుడు హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆయన రామానాయుడు కాదని డ్రామా నాయుడు అని ఎదేవా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెంలో విచ్చలవిడిగా కోడిపందాలు వేస్తున్న, పేకాట విస్తృతంగా సాగుతున్న పోలీసులు పట్టించుకున్న దాఖలా లేవని విమర్శించారు. ఇసుక గతంలో 6000 రూపాయలు ఉండేదని ప్రస్తుతం అది 12 వేల రూపాయలకు అమ్ముతున్నారని తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని ఇప్పుడు పైసా రావడం లేదని వెల్లడించారు. ట్రెజరీని పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల స్వాధీనంలోకి వెళ్లిపోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఒక్క ఏడాదిలోనే కరెంట్ బిల్లులు మూడు పర్యాయాలు పెంచారని, గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా బాదుడే బాదుడు అంటూ ఒక నాయకుడు ప్రచారం చేశాడని ఇప్పుడు ఒక్క ఏడాదిలోనే మూడు పర్యాయాలు కరెంట్ బిల్లులు పెంచారని దీనిని ఏమనాలని కొట్టు పరోక్షంగా వలవల బాబ్జిని ప్రశ్నించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన సాగుతోందని, 766 హత్యలు అత్యాచారాలు జరిగాయని అందులో 390 హత్యలు జరిగాయని వెల్లడించారు.



వినుకొండలో ఒక యువకుడిని వైసిపి సానుభూతిపరుడని పేరుతో నడిరోడ్డుపై హత్య చేశారని తెలిపారు. ఇటీవల ముగ్గురు యువకులు తప్పు చేశారనే సాకుతో పోలీసు అధికారులు ఇష్టానుసారంగా నడిరోడ్డుపై కొట్టారని ఇది ప్రజాస్వామ్య దేశం అని చట్టాన్ని చేతులు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో 360 కోట్ల రూపాయలు అవినీతి పాల్పడిన చంద్రబాబు ఏం చేశారని కేంద్ర ప్రభుత్వమే అప్పట్లో దీనిపై సమాచారం ఇచ్చిందని కొట్టు వివరించారు. తాడేపల్లిగూడెంలో లాండ్ ఆర్డర్ అదుపు తప్పిందని రౌడీయిజం గూండాయిజం పెరిగిపోయాయని ఆయన చెప్పారు. మద్యం రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని దీనిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ సీఐ జీతం తీసుకుంటున్నానని పేరుతో రెండు రోజులకు ఒక కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనలో తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# విషాదం వీడని వధువు

### కన్నబిడ్డను వదిలి వెళ్లిన సౌమ్య

**కాజులూరు , పెన్ పవర్, జూన్ 4:**
పసిపాపపై ప్రేమ, కుటుంబ ఘర్షణల మధ్య నలిగిపోయిన ఓ అమ్మాయి... చివరికి గోదావరి ఒడ్డున విషాదం. మనస్థాపంతో ఓ యువ వివాహిత నదిలో దూకి ప్రాణాలు విడిచిన ఘటన కరప మండలాన్ని కలచివేసింది. మండల పరిధిలోని దేగలపేట గ్రామానికి చెందిన దేవు త్రిమూర్తులు దంపతుల కుమార్తె సౌమ్య(23)కు రెండు సంవత్సరాల క్రితం కరప మండలం కొంగోడుకు చెందిన ఆట్ల సుభాష్‌తో వివాహమైంది. వివాహానంతరం వారికి 14 నెలల పసిపాప జన్మించింది. అయితే, వివాహానంతర జీవితం ఆనందంగా సాగలేకపోయింది. కుటుంబంలో కొన్నాళ్లుగా పెరుగుతున్న





కలహాలు, మాటలపోరు చివరికి సౌమ్యను తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. జూన్ 3వ తేదీ మంగళవారం మధ్యాహ్నం, అత్తారింటి నుంచి బయటకు వెళ్లిన సౌమ్య తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, తల్లిదండ్రులు గాలించినా ఆచూకీ లభించలేదు. ఇక ఆవేదనతో ఆమె తల్లిదండ్రులు కరప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ రోజు గడిచిన అనంతరం బుధవారం ఉదయం యానం సమీపంలో గోదావరిలో తేలిన మహిళా మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న సౌమ్య కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, అనంతరం దేగలపేటకు తరలించారు. అయితే, చిన్నారి ఆ పాప విషయంలో ఎవరి వద్ద ఉండాలి? అనే అంశం ఇరు కుటుంబాల మధ్య పెను దుమారాన్ని రేపింది. పెద్దల సమక్షంలో చర్చలు జరిపినా అవి విఫలమయ్యాయి. దీంతో మృతదేహాన్ని కరప పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులు ఆవేదనతో నిరసన తెలిపారు. పోలీసులు పరిస్థితిని శాంతిపూర్వకంగా సమస్యను పరిష్కరించారు. అనంతరం సాయంత్రం 8 గంటలకు కొంగోడు గ్రామంలో సౌమ్య అంత్యక్రియలు నిర్వహించారు. పాప బాధ్యతలు అమ్మమ్మ తాతయ్యలకు ఇరుపక్షాల పెద్దలు అప్పగించారు. ఇక ఆ పసిపాపకు అమ్మ ఒడిలో ఆరుబయట వెలుగు తెలియదు తల్లిని కోల్పోయిన చిన్నారి భవిష్యత్ ఎటు? అన్న ఆవేదన గ్రామంలో ప్రతి ఒక్కరిని కలచివేసింది.

# యోగా సాధనతోనే ఆరోగ్యం




**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 4 :**
యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని పలువురు పేర్కొన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని సచివాలయంలో బుధవారం యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్ లు మాట్లాడుతూ ప్రతీ రోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారని అన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని, దీనివల్ల ఆరోగ్యం సిద్ధించడంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. అలాగే యోగా సాధనతో ఆధ్యాత్మిక చింతన వృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు.

# నేడే మండలంలో వనం మనం కార్యక్రమం

**వై రామవరం, పెన్ పవర్, జూన్ 4 :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో నేడు వనం మనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఫారం పాండ్స్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో 325 ఫారం పాండ్స్ ఉన్నాయని, ఒక్కొక్క ఫారం పాండ్ లో 16 మొక్కలు చొప్పున 5200 మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఉపాధి కార్మికులు సచివాలయం సిబ్బంది పాల్గొనాలని అన్నారు.

# కోడిపందాలపై పోలీసులు దాడి

### 3 కత్తులు, మూడు కోడిపుంజులు స్వాధీనం

**చింతూరు, పెన్ పవర్, జూన్ 4:**
పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చిడుమూరు, కుంట గ్రామాల మధ్యలో బుధవారం కోడిపందాలు నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మందిపై కేసు నమోదు చేశారు. మూడు కత్తులు, మూడు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. కోడిపుంజుల పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**కాకినాడ. పెన్ పవర్ జూన్ 4 :**
కాకినాడ మునిసిపల్ కమిషనర్ భావన బుధవారం వివేకానంద పార్క్ వద్ద గల అన్న క్యాంటీ న్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కెంటీన్‌లోని పారిశుధ్య పరిస్థితులు, ఆహారం సమయానికి అందించబడుతున్నదా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఆహార నాణ్యతపై ప్రజలతో చర్చించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తక్కువ ధరకు మంచి నాణ్యత కలిగిన ఆహారం అందుబాటులో ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.కమిషనర్ పరిశుభ్రత పాటిస్తూ ఆహారం పంపిణీ ప్రక్రియ లో సమయపాలన పాటించేలా చూడాలని మరింత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలనీ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట కాంటీన్ నిర్వాహకులు,నోడల్ ఆఫీసర్లు, నగరపాలక సంస్థ సానిటరీ సూపర్ వైజర్ నాయుడు, ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్య రాజు, పర్యవేక్షక ఇంజినీరు వెంకట్రావు ఉన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

**చింతూరు, పెన్ పవర్, జూన్ 4:**
ఎర్రంపేట లో వాహనాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ అక్రమ గంజాయి రవాణా నిరోధానికి, లైసెన్స్ లేని మైనర్ బాలురు, సీ బుక్కులేని వాహనాలు వేసుకొని తిరిగితే కేసులు తప్పవని ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు.



ప్రథమ తప్పుగా భావించి విడిచిపెట్టారు. ఆటో లకు అన్ని డాకుమెంట్స్ తప్పని సరిగా ఉండాలన్నారు లేని పక్షాన్న కేసులు కడతా అని హెచ్చరించారు. తనిఖీ లలో యస్ ఐ రమేష్, కృష్ణ, ఎ యస్ ఐ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్స్ 2025 -26 నూతన క్యాబినెట్ ప్రమాణ స్వీకారం



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
అసోసియేషన్ అఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 ఇన్స్టలేషన్ వేడుక 'గీతిక' స్థానిక విద్యుత్ నగర్ చల్లా ఫంక్షన్ హాల్ నందు గవర్నర్ అలై పెంకే గోవిందరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలై డి. బి. జి శాస్త్రి విశిష్ట అతిధి ఇంటర్నేషనల్ 3%తీస% వైస్ ప్రెసిడెంట్ కె. రాజేశ్వరరావు గౌరవ అతిధులు ఇంటర్నేషనల్ డైరెక్టర్ కె. గాంధీ, ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు కటకం రాజేంద్రప్రసాద్, ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు అలై మాటూరి శిరీష, సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలై డిబిజి శాస్త్రి నూతన గవర్నర్ ను, కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేసి వారి విధి విధానాలను తెలియజేసి వారిచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో జిల్లా 106కు ప్రత్యేక గుర్తింపు ఉందని ఇప్పటివరకు 106 లో ఉన్న అన్ని క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు,అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ జిల్లాను ఉన్నత స్థాయిలో నిలిపారని అలాగే ఈ సంవత్సరం బాధ్యతలు చేపట్టిన అలై పెంకె గోవిందరాజు వారి కార్యవర్గ సభ్యులు,డిస్టిక్ లో ఉన్న అన్ని క్లబ్బులు మంచి మంచి సేవా కార్యక్రమాలు చేసి జిల్లా స్థాయిని ఇంకా ఉన్నత శిఖరాలకు చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, పి డి జి అలై కే మునిరెడ్డి, పిడిజి అలై వరలక్ష్మి, అలై దిలీప్ కుమార్ సదనాని, డిస్టిక్ ట్రెజరర్ అలై కిరణ్ కుమార్, వీఆర్వో అలై దుర్గా సుభద్ర, స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అలై మద్దా వికాష్, కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి అలై కొత్త మెహెర్ శ్రీరాములు, డిస్ట్రిక్ట్ చైరెపర్సన్ అలై వనుం ఊపేంద్రనాథ్,అలై కాకరపల్లి శ్రీనివాస్, రేజియన్ చైర్మన్ అలై ముద్దన వెంకటేష్, రీజియన్ సెక్రటరీ అలై శ్రీదేవి,అలై కె రజని గౌరి, అలై కె సతీష్,అలై కుమార్, అలై దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 7న 5 వేల మంది ఉపాధ్యాయులతో

# ప్రత్యేక యోగా

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
జూన్ 7న కాకినాడ 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలో మీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల మంది ఉపాధ్యాయు లతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7 వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల మంది ఉపాధ్యాయులతో కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలె త్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7, శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈనెల 7వ తేదీన సూర్య కళామందిర్ లో 200 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో 300 మందితో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కాపు జేఏసీ అధ్యక్షుడుగా

# బండ్రెడ్డి రామకృష్ణ

**టి.నరసాపురం, పెన్ పవర్, జూన్ 4 :**
గుర్వాయిగూడెం గ్రామ నివాసి అయిన బండ్రెడ్డి రామకృష్ణ టి.నరసాపురం మండలం కాపు జేఏసీ అధ్యక్షు డుగా నియమితుల య్యారని తెలిపారు. రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీ నివాస నాయుడు పోలవరం నియోజకవర్గం టి.నరసాపురం మండల కాపు సంఘం జేఏసీ అధ్య క్షుడుగా నియామకం చేశారని ఆయన చెప్పారు. ఆయన కేంద్ర ప్రభుత్వం ఉద్యోం చేసి పదవీ విరమణ పోందారు. టి.నరసాపురం లైన్స్ క్లబ్ సెక్రటరీ గా కొనసాగుతున్నట్లు చెప్పారు. పదవీవిరమణ తరవాత సామాజిక కార్యక్రమాల్లో తనవంతు సహాసహకాలు అందిస్తున్నారు బండ్రెడ్డి రామకృష్ణ. ఐతే తనమీద నమ్మకంతో కాపు సామాజిక వర్గంకు ,ఇతర సామాజిక వర్గాలకు సేవ చేసే అవకాశం లబించటం ఆనందంగా ఉందన్నారు. తనకు కాపు సంఘం జేఏసీ మండల అధ్యక్షుడు గా నియమించిన రాష్ట్ర కాపు జేఏసీ చైర్మెన్ అమ్మ శ్రీ నివాస నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈవిషయం పై గ్రామస్తులు కాపు సామాజిక వర్గం, ఇతర వర్గాలవారు, అభిమానులు రామకృష్ణ కు అభినందనలు తెలిపారు.



## కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో

# రాష్ట్రానికి పండుగ వాతావరణం

### నియోజకవర్గంలో ఘనంగా 'కూటమి విజయోత్సవ వేడుకలు'

**కాజులూరు, పెన్ పవర్,జూన్ 4:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో జనాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిచాయి. అభివృద్ధి,స్థిరత్వం కోసం ఎదురు చూసిన ప్రజలకు ఇది నిజమైన పండుగ రోజుగా నిలిచింది. "ఇదే నిజమైన ప్రజల గెలుపు" అంటూ నేతలు అభిప్రాయపడ్డారు.రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశకంగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఏర్పడిన దినాన్ని



పురస్కరించుకొని రామచంద్రపురంలో భారీగా నిర్వహించిన విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాజులూరు మండల టీడీపీ సీనియర్ నేత చుండ్రు వీర్రాజు చౌదరి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసం శెట్టి సత్యం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాజులూరు మండలంలోని కూటమి శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల మద్దతును ప్రదర్శించారు.కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు మాట్లాడుతూ "ప్రజలు విసిగిపోయిన పాలనను మార్చాలని నిర్ణయించుకొని కూటమికి అధిక మెజార్టీ ఇచ్చారన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి దారిదాపులు కనిపించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఐదేళ్ల అభివృద్ధికి నాంది పలుకుతుంది," అని అన్నారు.మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఘన విజయంతో నెగ్గించుకోవడం ఆనందదాయకమని,ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనమని నేతలు పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలతో దారి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చవ్వాకుల నారాయణమూర్తి, నక్క శ్రీను, మేడిశెట్టి పెద్ద, అంగర కృష్ణ, పలివెల రాజు,అంగర శ్రీను, సలాది సాయిబాబా, కోకా హరి, తదితరులు పాల్గొన్నారు.



# వరుపుల రాజా మెమోరియల్..

## మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే సత్యప్రభ బహుమతి ప్రధానం







**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 4:**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహింపబడును రాజా మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విజేతలకు బహుమతి ప్రధానం బుధవారం చేపట్టారు. స్థానిక ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్లో చేపట్టిన వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ గ్రౌండ్ టీం , బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్రస్థాయిలో చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 40 టీంలు పాల్గొనగా 22 రోజుల పాటు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఏలేశ్వరానికి చెందిన బ్యాడ్ బాయ్స్ టీం విజయం సాధించగా,రన్నర్ గా జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం నిలిచింది.గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 50 వేలు నగదు షీల్డ్ ను బొదిరెడ్డి గోపి సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బహుమతి ప్రధానం అందజేసారు. ద్వితీయ స్థానం పొందిన జగ్గంపేట వారియర్స్ టీంకు 30,000 రూ.నగదు షీల్డ్ ను ముగడ శ్రీనివాస్ సమకూర్చగా ఏలేశ్వరం మండలం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి బహుమతి ప్రధానం చేశారు.శిడగం బాలు,కిలారీ రాంబాబు, గొంతిరెడ్డి రవి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ లకు



సమకూర్చగా స్థానిక ఎస్సై రామలింగేశ్వరరావు,స్థానిక నేతల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ గెలుపొందిన ప్రథమ,ద్వితీయ టీంలను అభినందించారు. యువత చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ చూపించాలన్నారు. క్రీడల్లో రాణించిన ఎంతోమంది వ్యక్తులు మన కళ్ల ఎదటే దర్శనమిస్తున్నారని, వారిని చూసి ఎదగాలనే పట్టుదలతో తమకిషమైన క్రీడలో రాణించాలన్నారు.బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ దివంగత పరుపులు రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి టీంకు అభినందనలు తెలిపారు.సుమారు 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న క్రికెట్ టీమ్ లకు అన్ని వసతులు కల్పించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీంను,రన్నర్ గా నిలిచిన జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం ను అభినందించారు.స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో రానున్న రోజుల్లో ఏలేశ్వరంలో ఉన్న ఆట స్థలానికి అన్ని వసతులు కల్పించి మెరుగ్గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యాళ్ల జగదీష్,కర్రోతు గాంధీ, శంఖాని బాబ్జి,రుచి రమేష్, అనంతారపు రాజు,ఇన్చార్జి ప్రిన్సిపల్ కారోతు బాబ్జి, శిడగం ఫణి,ప్రభాకర్, గ్రౌండ్ టీం సభ్యులు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సహజ ప్రసవాల పట్ల

# వైద్యులు శ్రద్ధ తీసుకుంటారు

వర్ధినిడి విజయలక్ష్మి

ఏలేశ్వరం సిహెచ్సీలో వర్ధినీడి విజయలక్ష్మి ఆర్థిక సహకారంతో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 4:**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిండు గర్భిణీ స్త్రీల సహజ ప్రసవాల పట్ల వైద్యులు శ్రద్ధ తీసుకుంటారని సమాజ సేవకురాలు వర్ధినీడి విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. స్థానిక సిహెచ్సీ లో విజయలక్ష్మి ఆర్థిక సహకారంతో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆశీస్సులతో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించ గలుగుతున్నానని విజయలక్ష్మి అన్నారు. ఇప్పటివరకు ఏడు సంవత్సరాల నుంచి వందకు పైగా సామూహిక సీమంతాల కార్యక్రమాలను తన సొంత ఖర్చులతో నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారిణి డాక్టర్ స్వప్న మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సాధారణ డెలివరీ కే ప్రభుత్వాసుపత్రిలో ప్రాధాన్యతీస్తుందని అన్నారు. ఏలేశ్వరం సిహెచ్సిలో కాకినాడకు చెందిన వర్ధినీడి విజయలక్ష్మి సొంత నిధులతో సీమంతాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిహెచ్ సీ సూపరిండెంట్ డాక్టర్ బి శైలజ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఒకటవ నెల నుంచి తొమ్మిదో నెల వరకు పౌష్టిక ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే పురుడు పోసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు వి.ఎన్. ఎస్.వాణి,కే వరలక్ష్మి, స్టాఫ్ నర్స్ పరిమళ,గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం పాలన

# సంవత్సరం విజయవంతం



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.4**
కూటమి ప్రభుత్వం పాలన విజయవంతంగా ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సుపరిపాలన మొదలై ఏడాది పీడా విరగడై సంవత్సరాది అని 4వ తేదీన పండగల నిర్వహణ చేసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించిన సందర్భంగా సంక్రాంతి దీపావళి కలబోసిన వేడుకలు చేయాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారు.కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి సుపరిపాలనకు సంవత్సరం పూర్తయిందని ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పండగలు చేసుకుందామని రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు మహిళలు,శ్రేణులు కేంద్ర కార్యాలయాల నుండి సమాచారం ఇచ్చారని, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తెలిపారు.సుపరిపాలనకు ఏడాది అని పేరుతో నాలుగోవ తేదీన ఉదయం మన వాకిల్లో రంగవల్లు అలంకరించాలని మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా వి.ఆర్.పురం మహిళా మణులతో ముగ్గులపోటీలు నిర్వహించారు.సాయంత్రం దీపావళి మాదిరిగా దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చారు.ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాగుల ప్రమీల రాణి శ్రీరామగిరి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్,మండల కార్యదర్శి బాగుల అంజన రావు, నాయకులు బొర్రా గణేష్,అల్లాడ శ్యామ్,ముర్ల రత్నాకర్ రెడ్డి,అందెల శ్రీరామ్ మూర్తి రెడ్డి,జనసేనపార్టీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ పశువుల రవాణా

## బొలెరో పికప్ వాహనం సీజ్, ఒకరు అరెస్ట్... జడ్డంగి, ఎస్సై చిన్నబాబు

**రాజవొమ్మంగి పెన్ పవర్ జూన్ 4**
రాజవొమ్మంగి మండలం, జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశు వులను రవాణా చేస్తున్న ఓ బొలెరో పికప్ వాహనాన్ని జడ్డంగి ఎస్సై చిన్నిబాబు సీజ్ చేశారు. ఈ ఘటనలో పశువులను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మైదాన ప్రాంతాలకు పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై చిన్నిబాబు బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న బొలెరో పికప్ వాహనాన్ని గుర్తించి సీజ్ చేశారు. వాహనంలో ఉన్న పశువులను గొంతువానిపాలెం గోశాలకు తరలించినట్లు ఎస్సై చిన్నిబాబు మీడియాకు వివరించారు.ఎటువంటి అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తే, యానిమల్స్ యాక్ట్ ప్రకారం చట్టపరంగా కఠిన శిక్ష పడుతుందని ఎస్సై హెచ్చరించారు. అక్రమ రవాణా చేసే వారికి ఎన్నిసార్లు హెచ్చరించినా యధావిధిగా కొనసాగిస్తున్నారని, ఇకపై పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### హామీలు అమలుపరిచేలా

# చొరవ తీసుకోవాలి

ద్వారంపూడి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం ర్యాలీ

ఆర్డీవో కు వినతి పత్రం



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
కాకినాడ నగర మాజీ శాసనసభ్యుల ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెనుపోటు దినం ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలకు హామీలను ఇచ్చి ఏడాది పూర్తవుతున్న ఎప్పటి వరకు ఒక హామీని కూడా నెరవేర్చుకోలేక చేతులెత్తేసిందని పార్టీ అధిష్టానం ఆయన జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ 4 ను వెన్నుపోటు దినంగా వైసిపి నిర్వహించడం జరిగిందని ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి నిలబెట్టుకోకుండా వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు ఈ సందర్భంగా ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించి ప్రభుత్వ హామీలు అమలుపరిచే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న గౌడ మాజీ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి సుంకర విద్యాసాగర్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ నగర అభివృద్ధికై విజన్ - 2029 యాక్షన్ ప్లాన్

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
స్వర్ణాంధ్ర– 2047 లక్ష్య సాధనలో భాగంగా కాకినాడ నగర అభివృద్ధికై కాకినాడ నగర విజన్ యాక్షన్ ప్లాన్ 2029 రూపొందించడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జగన్నాథపురం నందు సిటీ ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, జిల్లా వృద్ధి రేటు15 శాతానికి పెంచేందుకు అధికారులు కృషి చేయడం జరుగుతుందని, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత వంటి విధానాలతో తాజా విజన్ రూపొందించడం జరిగిందని, 2029 నాటికి కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి కాకినాడ నగరం అభివృద్ధికై కృషి చేయడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సుధాకర్, ఎస్.ఇ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్, సీవీఎపి టీమ్ సుష్మ, సూర్య కుమారి, సాయి పూజ, దేవిక, శాలిన తదితరులు పాల్గొన్నారు.



### జనసేన ఆధ్వర్యంలో

# జగ్గంపేటలో సంబరాలు






**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 4:**
కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జనసేన పార్టీ ఆదేశాల మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ముందుగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చిత్రాన్ని దీపాలతో అలంకరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ భారీ కటౌట్ ను జగ్గంపేట సెంటర్ లో ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కటౌట్ లకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలు జనసైనికులతో కలిసి తుమ్మలపల్లి రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం జగ్గంపేట సెంటర్లో వాహనదారులకు ప్రజలకు స్వీట్లు పంచి తుమ్మలపల్లి రమేష్ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

# ప్రజలకు సమాధానం చెప్పాలి

### వెన్నుపోటు కార్యక్రమంలో ప్రత్తిపాడు.. వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు డిమాండ్





**కిర్లంపూడి, పెన్ పవర్ జూన్ 4:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో చేపెట్టిన వెన్నుపోటు కార్యక్రమం విజయవంతం అయింది. నియోజకవర్గ పరిధిలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం,రౌతులపూడి మండలాల నుండి భారీ సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ స్వగృహానికి తరలివచ్చారు. కిర్లంపూడి నుండి ప్రత్తిపాడు వరకు భారీ మోటార్ సైకిళ్లపై ర్యాలీగా తరలి వెళ్లి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైనా, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం పైనా తహాసిల్దార్ కి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నో అమలుకాని హామీలు ఇచ్చి, సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ఇంతవరకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయక పోవడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలను ఎందుకు మోసం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఏదో ఉద్ధరిస్తారని ప్రజల మీకు పట్టం కడితే ప్రజలను నట్టేట ముంచారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ఎంతో మేలు చేస్తే, మీరు అధికార దాహంతో అధికారంలోకి వచ్చి ప్రజలను సర్వనాశనం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే కాకుండా, వైసీపీ నాయకుల మీద కార్యకర్తల మీద హత్యా రాజకీయాలు చేసి, అక్రమ కేసులు బనాయిస్తున్నారని దుయ్య పెట్టారు. ఎన్ని కేసులు పెట్టి భయపెట్టినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భయపడడానికి సిద్ధంగా లేరన్నారు. రానున్న కాలంలో మళ్లీ ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని తెలియజేశారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన సమయంలో ప కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి పాలనతోనే

# రాష్ట్రం సువర్ణమయం

### కూటమి ఏడాది పాలన పై రామచంద్రపురంలో అంబరాన్ని అంటిన సంబరాలు




**కె గంగవరం పెన్ పవర్ జూన్ 4:**
రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ విజయం అందించిన రోజు జూన్ 4. నవ్యాంధ్ర రాష్ట్రానికి జన రంజక, సుపరిపాలన అందించి ప్రభుత్వాన్ని బలపరిచిన రోజు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించిన రోజు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన రోజు. గత ఏడాది జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు. రామచంద్రపురం నియోజవర్గానికి మనసున్న మారాజు వాసంశెట్టి సుభాష్ ను భారీ మెజార్టీతో గెలిపించిన రోజు. అంతటి విశేషమున్న ఈ పండుగను బుధవారం రామచంద్రపురం నియోజవర్గ కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు. కేకు కోసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి ఒక పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకున్నారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం గారు ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామచంద్రపురంలోని మంత్రి సుభాష్ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు భారీ ర్యాలీగా మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్‌కు చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. అనంతరం రాజగోపాల్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే జరగడం పట్ల వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ఏడాది కాలంలో రూ.125 కోట్లతో మంత్రి సుభాష్ అభివృద్ధి చేసి చూపించారన్నారు.ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక పిల్లి పిల్ల కాకులు అవినీతి, అక్రమాలు అంటూ ప్రేలాపనలు, ఆరోపణలు వాగుతున్నారన్నారు. దమ్ముంటే అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఒక్క కూటమి ప్రభుత్వమే ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలదని నమ్మిన ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటుతో భారీ విజయం ఇచ్చారన్నారు. కూటమి ఇచ్చిన ఎలక్షన్ హామీలన్నీ ఏడాదిలోపే 70 శాతం పైగా అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమిపాలనపై మతి చలించి, పిచ్చివాగుడు మాట్లాడుతూ వెన్నుపోటు దినం అంటూ సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులు, ఏడాదిలో చేసి చూపించడం వెన్నుపోటా..! హామీలన్నీ అమలు చేయడం వెన్నుపోటా..! అసలు వెన్నుపోటు అంటే ఏంటో అర్థం తెలుసా.. ప్రజలను నమ్మించి మోసం చేసిన మీది వెన్నుపోటు.. అభివృద్ధిని పక్కనపెట్టి.. అన్యాయాలు, అక్రమాలు చేసి నమ్మిన ప్రజలను మీరు వెన్నుపోటు పొడిచారు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి పార్టీ ప్రజల ఆగ్రహానికి గురై ఏడాది అయింది.. వైసిపి పార్టీ చచ్చిన రోజని, భూస్థాపితం అయ్యిందని సంవత్సరికం చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోపే అమలు చేయడ శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రజలను, తల్లిని, చెల్లిని, నిరుద్యోగులను, ఎస్సీ,ఎస్టీ, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసి మాట తప్పి, వెన్నుపోటు పొడిచిన జగన్ ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత నిధులను వెచ్చించి కష్టాల్లో, బాధల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గతంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుసని ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా

# సానా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ: "ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. ఈ కాలంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. కానీ ఇదే రోజు వైసీపీ 'వెన్నుపోటు దినం'గా పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టడం దురదృష్టకరం. రాష్ట్ర ప్రజల మద్దతు లేకపోవడమే వారి నిరసనలకు ప్రజా ప్రతిస్పందన లేకపోవడానికి కారణం.గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ప్రతి కార్యక్రమాన్ని మేము పునఃప్రారంభించాం. ముఖ్యంగా రాజధాని అభివృద్ధి పనులు తిరిగి మొదలయ్యాయి.మేము అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.3000 నుంచి రూ.4000కు పెంచాం, సి.సి. రోడ్లు, బీసీ రోడ్లు వందల కిలోమీటర్ల పరిధిలో వేయించాం, 16,347 పోస్టులతో డిఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేశాం ఇది మా



ప్రభుత్వం ఇచ్చిన తొలి హామీ, 'దీపం-2' పథకం కింద ఉచితంగా సీలిండర్లు అందించాం, అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం, రైతులకు పంట కొనుగోలు అనంతరం వెంటనే డబ్బులు చెల్లించాం, మత్స్యకారులకు రూ. 20,000 ఆర్థిక సహాయం అందించాం. మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ హామీని విస్మరించి డబ్బుల కోసం అక్రమ మద్యం అమ్మకాలు చేసి రూ.3500 కోట్లు లూటీ చేసింది - ఇదే నిజమైన వెన్నుపోటు. ఉద్యోగ హామీ ఇచ్చి, ఇవ్వకుండా యువతను మోసం చేయడం వెన్నుపోటు కాదు అంటే మరేమిటి? పేదలకు అన్న క్యాంటీన్లు తొలగించి ఆకలితో వదిలేసిన వాళ్లు ఎవరు? - ఇదే ప్రజల గుండెల్లో వెన్నుపోటు. ఈ రాష్ట్రానికి అభివృద్ధి తెచ్చింది చంద్రబాబు నాయుడు గారి పాలన మాత్రమే. ప్రజల ఆశల్ని తాకట్టుపెట్టినవాళ్లకు ఈ రోజు నిరసన చేసే హక్కు లేదు. రాజకీయ భవిష్యత్తు కోసం కాదు, ప్రజల కోసం ప్రజల మధ్య ఉండాలి. ప్రజల కోసం పనిచేయాలి అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం." అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ: ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక చారిత్రకమైన రోజు. 2024 జూన్ 4న రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై తిరస్కారం వ్యక్తం చేస్తూ, వారి నిరంకుశ పాలనకు ముగింపు పలికిన రోజు ఇది. ఆ రోజు నుంచి ఇప్పటి వరకు పూర్తిగా పాలన విధాన పరంగా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.కానీ ఈ రోజు వైసీపీ పార్టీ 'వెన్నుపోటు దినం' అంటూ నిరసనలు చేపడుతుంది. వారి నిరసనలు చూస్తే, పది మందికూడా హాజరు



కాలేదు. ప్రజల వైఖరి వాళ్ల పట్ల ఎలా ఉన్నారో ఇది నిదర్శనం. ప్రజలు మమ్మల్ని నమ్మి గెలిపించారు- మేము ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం అని అన్నారు.కాకినాడ జిల్లా అభివృద్ధి కోసం మేమంతా కలసి, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు.మా లక్ష్యం %-% కాకినాడ జిల్లాను ఒక బంగారు జిల్లాగా తీర్చిదిద్దడం. అందుకు అవసరమైన ప్రణాళికలు, కృషి, నిబద్ధత మా దగ్గర ఉన్నాయి" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్తిబాబు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ టిడిపి సీనియర్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు నులుకుర్తి వెంకటేశ్వరరావు బిజెపి నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య టిడిపి బిజెపి జనసేన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు మరిడమ్మ పందిరిరాట

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 4 :**
భక్తులపాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం పందిరి రాట వేయనున్నారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ ఉదయం 8.49 గంటలకు పందిరిరాట వేయనున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. ఈనెల 24 నుంచి జూలై నెల 31 వ తేదీ వరకు అమ్మవారి ఆషాడ మాస జాతర మహోత్సవాలు జరగనున్నాయని ఆమె వెల్లడించారు.



# పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి

## ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 4 :**
కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.బుధవారం కాకినాడ సిటీ సాంబమూర్తినగర్, రెవెన్యూ కాలనీలో ఉన్న ప్రధాన డ్రైన్ లను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు. డ్రైన్ లలో నీరు పారకుండా అడ్డుగా ఉన్న చెత్తను, శుభ్రం చేసేందుకు వీలుగా లేని ప్రాంతాలను పరిశీలించి వాటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని, రానున్న వర్షాకాలం నేపధ్యంలో ముంపు ప్రాంతాలపై ఎటువంటి ప్రభావం పడకుండా ఉండేందుకు డ్రైన్ లలో పూడిక తీయడం జరుగుతుందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నగరంలో ప్రధాన డ్రైన్ లను నిర్మించడం జరిగిందని, కాని గత ప్రభుత్వంలో వాటి నిర్వాహన చేయకపోవడం వలన ఎక్కడి అక్కడే ఉండిపోయి డ్రైన్ లలో నీరు పారకపోవడం నగరంలోని పలు వార్డులు నీటమునగడం జరుగుతుందని తెలిపారు.
ప్రస్తుతం వర్షాకాలం రానున్న నేపధ్యంలో వర్షాలు పడేలోపు డ్రైన్ లలో పూడికతీతలు పూర్తయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు చేస్తున్న కృషి కి ప్రజలు కూడా తొడ్పాటు అందించి బాధ్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, గాది శివరామకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వీచరణ్, ఈ.ఈ. మచ్చారావు, డి.ఈ లక్ష్మీనారాయణ,సానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కూటమి పార్టీల నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4 అరాచక పాలనకు

# ప్రజలు ఓటుతో వెన్నుపోటు పొడిచిన రోజు

### ప్రతిపక్షానికి కూడా పనిచేయకుండా11 సీట్లకు వెన్నుపోటు పొడిచిన రోజు...మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి

**గంగవరం, పెన్ పవర్, జూన్ 4:**



ప్రజాస్వామ్యం గెలిసిన రోజు ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి మద్దతుతో దుష్ట పాలనను అంతమందించిన రోజు జూన్ 4 ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినం పాటించమని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఒక సంవత్సరం కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొదటిగా మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు . తల్లికి వందనం జూన్ 15 లోపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 లోపు జిల్లాలలో తిరుగుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ఖరీఫ్ సీజన్ నుండి మూడు దఫాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. 2000 రూపాయలు పెన్షన్ 3000 చేయడానికి నాలుగు సంవత్సరాలకు కానీ ఇవ్వలేకపోయారు సరే నువ్వు ఇచ్చిన హామీల లోను జలయజ్ఞానికి వెన్నుపోటు పొడి చావు. రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచావు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తానని చేయకుండా వెన్నుపోటు పొడి చావు అన్నారు. బహుళార్థక సాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు 7 లక్షల20 వేల ఎకరాలకు, మరియు 960 మెగా వాట్లకు విద్యుత్ శక్తి ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టుకు వెన్నుపోటు పొడిచావన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో అమరావతి రాజధాని లేకుండా వెన్నుపోటు పొడిచావన్నారు. జల జీవన్ మిషన్లో ఇంటి ఇంటికి కులాయి పథకం 16 వేల 483 కోట్లుకేంద్రం ఇస్తే ఖర్చు పెట్టకుండా వెన్నుపోటు పొడిచావన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చేయకుండా నీ సొంత బ్రాండ్లను మద్యం అమ్మకానికి వేలకోట్లు రూపాయలు సంపాదించి మద్యపాన నిషేధానికి వెన్నుపోటు పొడిచావన్నారు. ఎస్ టి,ఎస్ సి బి సి,ఆయా వర్గాలకు చెందవలసిన నిధులను దారి మళ్లించి వెన్నుపోటు పొడిచావన్నారు. నీకు ప్రభుత్వ పాలన చేతకాక మద్యంలో 25 వేల కోట్ల అప్పు తెచ్చావు విశాఖలో 13 స్థలాలను తాకట్టుపెట్టి వెన్నుపోటు పొడిచావన్నారు. చివరికి మీ బాబాయిని నీ మనుషులతో గొడ్డలిపోటుతో హత్య జరిగితే నారా సుర రక్త చరిత్రతో వెన్నుపోటు పొడిచింది గాక ఇంకా సిగ్గు లేక వెన్నుపోటు రాజకీయాల చేయడం సరికాదని విమర్శించారు.

### నవోదయ పదవ తరగతి పరీక్షల్లో

# ప్రథమ స్థానం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 4:**
జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెూంగార్డు కే దుర్గారావు కుమారుడు సత్యానందం పెద్దాపురం నవోదయ పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు గాను 487 మార్కులు సాధించాడు. అదేవిధంగా దక్షిణ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లో ప్రతిభ చాటి దక్షిణ బెంగళూరులో సీటు సాధించాడు. ఈ




సందర్భంగా విద్యార్థి సత్యానందంను జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాథరావు అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు.

- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 4 పెన్ పవర్.** మండలం లో గల తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి తనికిచేసారు. ఈ సందర్భంగా.

రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ.

ఎనీమియా యాక్షన్ కమిటీ మీటింగ్ ప్రతినెల మొదటి బుధవారం మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా జరిగేలా చూడాలన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని ఆమె సూచించారు మరియు
అన్ని ఇండికేటర్స్ శాతం తక్కువగా ఉంది ఇంప్లిమెంటేషన్ ఉండాలని.

క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని. డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి అన్నారు

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బుద్దెస్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "వెన్నుపోటు దినం" సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు /గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 4:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేసిందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4న "వెన్నుపోటు దినం" గా నిరసన కార్యక్రమం నిర్వహించారు.పాడేరు శాసనసభ్యులు మరియు అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం క్యాంప్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా సాగింది. అనంతరం డీఆర్వో పద్మలత కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, "ఎన్నికల ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలతో ప్రజలను మభ్యపెట్టిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంగా ఒక్క హామీను కూడా అమలు చేయకుండా మోసపూరిత పాలన కొనసాగిస్తోంది" అని ఆరోపించారు.అయితే గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో గిరిజన ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి పనులు %-% రోడ్లు, త్రాగునీటి సరఫరా, సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రజల సాక్షిగా వాస్తవం పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు మోసాలు, అన్యాయాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవాస్తవమైన ఫిలాసఫీలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "ప్రజలు తమ భవిష్యత్తు మెరుగుపరచాలనే ఆశతో అధికారాన్ని అప్పగిస్తారు, కానీ ఈ ప్రభుత్వం వారి ఆశలకు విరుద్ధంగా పనిచేస్తోంది" అన్నారు.ఈ కార్యక్రమంలో
జి.మాడుగుల జడ్పీటీసీ సభ్యురాలు మత్స్యరాస వెంకట లక్ష్మీ,చింతపల్లి జడ్పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య,చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి,జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి,పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు,జీకే వీధి వైసీపీ అధ్యక్షులు గిరి ప్రసాద్,జి. మాడుగుల మండల అధ్యక్షులు ఎన్.మత్స్యకొండం నాయుడు, కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు బి. అప్పారావు, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాంగి గణబాబు, రాష్ట్ర మరియు జిల్లా నియోజకవర్గాల అనుబంధ విభాగాల నాయకులు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆశల్ని విస్మరించిన ప్రభుత్వానికి గట్టి సందేశం వెళ్లిందని, హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ప్రజల తీర్పు తప్పక వుంటుందని నేతలు హెచ్చరించారు.

## వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి 13 వ వార్డు మద్దతు

నిరసన ర్యాలీగా కదలిన 13 వ వార్డు వైసిపి నాయకులు మహిళలు కార్యకర్తలు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 4:** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కేకే రాజు. తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు పిలుపుమేరకు 13వ వార్డు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో నగరంలో తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి మద్దతుగా 13వ వార్డు నుండి అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు మహిళా విభాగాల నాయకురాలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తరలి వచ్చారు. ముందుగా ఆఖరి బస్టాప్ వద్దగల వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం పూల మాలలు వేసి ర్యాలీగా తరలి చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేసి చేసిన మోసాలు,అరాచకాలు, అన్యాయాలపై వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయం కు వెన్నుపోటు దినం అని నిరసన ర్యాలి జరిగింది.ద్విచక్ర వాహనాలు ఆటోలు పలు వాహనాలలో వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ 13,11,12 10 9 వార్డుల మీదగా జిల్లా పరిషత్ వరకు కొనసాగింది. అనంతరం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

## హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన డిఎంహెచ్వో డాక్టర్ జమాల్ బాషా





**హుకుంపేట పెన్ పవర్ జూన్4** హుకుంపేట ఆరోగ్య కేంద్రంలో అల్లూరి డిఎంహెచ్వో డాక్టర్ జమల భాష. హుకుంపేట ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ సౌజన్య తో మాట్లాడుతూ ప్రతిరోజు వచ్చే ఓపి ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క సీజన్ లో వచ్చే వ్యాధులు మలేరియా, టైఫాయిడ్ టిబి వంటి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు అన్ని పరీక్షలు తప్పనిసరిగా. జరగాలని వైద్య సిబ్బందిని సూచించారు తర్వాత టీబీ వ్యాధి సంబంధించి 100 ప్రోగ్రాంలో ప్రతి పంచాయతీ గ్రామాలలో కఫం, పరీక్షలు చేయించాలని సూచించారు. అలాగే కోట్నాపల్లి పంచాయతీ లో మరియు పెదగరువు గ్రామంలో గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సరైనటువంటి పౌష్టికాహారం ఆకుకూరలు పాలు, గుడ్లు, చెక్కిళ్ళు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాంలో చిన్న పిల్లల టీ కాలు గురించి అంగన్వాడి సెంటర్లో పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాది సంబరాల పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు





**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 4:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా మునగపాక గ్రామం నందీశ్వరుని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హాజరయ్యారు.
రాష్ట్రానికి అరిష్టం పోయి ఏడాదైనా రోజు సందర్భంగా ప్రకృతి విఘాతకుడు పులివెందుల ఎమ్మెల్యే
వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కనుమరుగైన రోజు అని తెలిపారు.తల్లిని, చెల్లిని , ఓటేసిన ప్రజలను వంచించిన ...

... సీట్లకే పరిమితం అయ్యారని ఎద్దావా చేశారు.
రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు దినమని జగన్ బయటకు వస్తున్నారు అని.నరేంద్ర మోడీ చంద్రన్న పాలనకు డిప్యూటీ.సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చుకుంటూ. వస్తున్నారు అని ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్చుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్లు హాస్పిటల్స్ కాలువలు ఫంక్షన్స్. గ్రామాల్లో డ్రైనేజీలు అభివృద్ధి చేశాం అని తెలిపారు. ...

## కూటమి ప్రభుత్వ సంవత్సర పాలన విజయవంతం

మోదీ, చంద్రబాబు, పవన్‌కి పాలాభిషేకం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 4:** కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలనలోకి తీసుకొని ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గూడెం కొత్తవీధిలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కూటమి నేతలు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం నుండి కోలుకొని తర్వాత రాష్ట్రాన్ని నిలదొక్కుకునే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం అనేక పెట్టుబడులను ఆకర్షించిందన్నారు. పారదర్శక పాలనతో అభివృద్ధి మార్గదర్శకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధిని కాదని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుల ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. "వైసీపీ నాయకులకు బాధ్యతతో స్పందించడం తెలియదు. గతంలోనే చట్టాలు ఉల్లంఘించిన వారే ఇప్పుడు మేము మాట్లాడినా సమస్య అంటున్నారు," అని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వం కాలంలో గంజాయి మాఫియా, రౌడీషీటర్ల పెంపుదల, దళితులపై అణచివేతలు జరిగాయని అన్నారు. "ఇప్పుడు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వానికి ఎన్ని అడ్డంకులు ఉన్నా, అభివృద్ధి పథంలో వేగంగా ప్రయాణిస్తోంది. గిరిజన గ్రామాల్లో రోడ్లు, మంచినీటి పథకాలు, ఇళ్లు వంటి మౌలిక వసతులు అందిస్తున్నాం," అని కూటమి నేతలు తెలిపారు.

# కూటమికి అధికారం ఇచ్చినందుకు వెన్నుపోటు పొడిచారు





గాజువాకలో వెన్నుపోటు దినం చేపట్టిన వైసీపీ

**గాజువాక: పెన్ పవర్, జూన్ 04**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి అధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. పాత గాజువాక జంక్షన్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యుడు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ హామీలను భూతద్దంలో చూపించి ప్రజలను మోసం చేసిన చంద్రబాబును నమ్మే స్థితిలో లేరన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పని చేశారని తెలిపారు. ఒంటరిగా పోటీ చేస్తే గెలవడం కష్టమని భావించి బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయని అసమర్థుడిగా నిలిచారని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి తిరుగుబాటు రాకముందే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర నాయకులు ఉరుకూటి అప్పారావు, కార్పొరేటర్లు ఉరుకూటి చందు, భూపతిరాజు సుజాత, మహ్మద్ ఇమ్రాన్, పల్లా చినతల్లి, ధర్మాల శ్రీనివాస్, గౌస్, నాగేంద్ర, వార్డు అధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీపై పాముకాటు



**గుమ్మలక్ష్మీపురం జూన్ 4. పెన్ పవర్:**బాలేసు గ్రామంలో ఉపాధి హామీ కూలి పై పాముకాటు వేసింది. బాలేసు పంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కీలక దాసు అధ్వర్యంలో బుధవారం ఉదయం ఉపాధి పనికి వెళ్లిన తోయక దామి(55)అనే మహిళపై ఈ సంఘటన జరిగింది ఈ సందర్భంగా విలేకరులతో ఫీల్డ్ అసిస్టెంట్ మాట్లాడుతూ. రోజు లాగానే బుధవారం ఉదయం ఉపాధి పనికి అందరూ బయలుదేరారు పని మొదలుపెటిన ఆ కొద్దిసేపటికే పొదల్లో నుంచి వచ్చిన పాము ఆమెను కాటు వేసిందని. ఆమెను హుటాహుటిన రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య నిమిత్తం ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రమాదం ఏమీ లేదని వైద్యులు చెప్పారని ఫీల్డ్ అసిస్టెంట్ మీడియాకు తెలిపారు. అలాగే దాసు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఎమర్జెన్సీ కిట్లు ఏర్పాటు చేయాలని అలాగే సేద తీరేందుకు తార్పోలిన్ కూడా ఏర్పాట్లు చేయాలని. కావున సంబంధిత అధికారులు కూలీలపై దృష్టి సారించి తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు కోరరు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 4:**కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తుందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం దేశ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోది దేనన్నారు. మండలంలో పార్టీకు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా ప్రతి నేత కార్యకర్తగా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుండే పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ విధి విధానాలపై సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు (నాని), సన్యాసిరావు, పార్టీ జిల్లా నేతలు మేడిబోయిన చక్రారావు(చిన్న ), గాలి దేముడు శరభయ్య అర్జున్ రెడ్డి దారకొండ త్రినాథ్ మండల సహాయ కార్యదర్శి చిన్నిరాజు, నాగేష్, సిద్దు రాజవొమ్మంగి మండల బిజెపి మండల కార్యదర్శి శ్రీను తదితర పలువురు పాల్గొన్నారు.

## నయవంచనకు. హత్య రాజకీయాలకు. విధ్వంసాలకు. బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి-రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా విమర్శ





-ప్రజా తీర్పును గౌరవించలేని జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు

**గాజువాక పెన్ పవర్, జూన్ 04:**తన అధికారం కోసం సొంత బాబాయ్ ని హత్య చేయించిన జగన్ మోహన్ రెడ్డి. కరుడుగట్టిన రౌడీలను తెనాలిలో పరామర్శించి తన నేర స్వభావాన్ని తన నేర స్వభావాన్ని మరొకసారి రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొచ్చాడని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం తీసుకువెళ్లిన టిడిపి అధినేత చంద్రబాబు అభినందనీయం అన్నారు . జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన తన వికృతమైన చర్యలపై ఆత్మ విమర్శ చేసుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కూటమిపాలన ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తున్నారని. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధానమంత్రి మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకుపోతామని అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి సింగల్ డిజిట్ కే పరిమితమైపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్ రాష్ట్ర టిడిపి నాయకుడు చెరుకూరి నాగేశ్వరరావు. 66వ టిడిపి అధ్యక్షుడు గోమాడ వాసు. 73 వ టీడీపీ అధ్యక్షుడు సింగూరు అనంత్. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్. ప్రధాన కార్యదర్శి పోతున వెంకటరావు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిని విజయకుమార్. జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి. జిల్లా పార్టీ కార్యదర్శిలు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ. గంట అబ్బాయి. రాజన్ రాజు. సింగంపల్లి దేవుడు. కరణం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును ఆశిస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు

## ఇచా ఫౌండేషన్ లో మానవత్వాన్ని చాటుకున్న సృష్టి వరల్డ్ స్కూల్.





**గాజువాక:పెన్ పవర్, జూన్ 04,** ఉక్కునగరం సృష్టి వరల్డ్ స్కూల్ డైరెక్టర్ పి సుశీల రాణి జన్మదినాన్ని పురస్కరించుకొని కొండకర్ల లోని' ఈచ' ఫౌండేషన్ లో ఆప్యాయతతో కూడిన సేవా కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించింది. అక్కడ ఉన్న అనాథలను, దివ్యాంగులను పరామర్శించి, ఆప్యాయంగా పలకరించి వారికి అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘన కంభం మరియు పాఠశాల సీఈవో అభిరామ్ హాజరయ్యారు. 30 సంవత్సరాల విద్యా ప్రయాణంలో ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని, కార్యక్రమంలో సుమారు 110 మంది సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతోపాటు, మానవీయ విలువలకు పాఠశాల ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది అనడానికి ఈ కార్యక్రమం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావడంతో సంబరాలు





- బంగారు మెట్ట పంచాయతీ కేంద్రంలో మహిళలకు ముగ్గుల పోటీలు.
- ముంచంగిపుట్టు మండల టీడిపి కార్యదర్శి కె జగత్రాయ్, జనసేనా మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్04.**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మండల టీడిపి నాయకులు బుదవారం సంబరాలు చేసుకున్నారు. మండల టీడిపి కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బంగారుమెట్ట పంచాయతీ కేంద్రంలో మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సుపరిపాలన మొదలైందన్నారు. "సుపరిపాలన మొదలై ఏడాది - పీడ విరగడై ఏడాది" అనే కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బంగారుమెట్ట గ్రామ పంచాయతీ కేంద్రంలో సంక్రాంతి, దీపావళి తరహా పండుగలను గుర్తు చేసేలా ముగ్గుల పోటీలు నిర్వహించమన్నారు. రాష్ట్రంలో గత 5సంవత్సరాల అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి చెంది, కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించరన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఒక వెయ్యి 5కోట్లతో రోడ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్ పథకంతో నీటి సమస్య పరిష్కారం, పీఎం జన్మన్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ఉపాధ్యక్షులు కే చందు, కిలగాడ సర్పంచ్ కె శివశంకర్, అరకు పార్లమెంట్ కార్యదర్శి పి కామేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి ఎం చిన్నిబాబు, జె ఎస్ పి ప్రధాన కార్యదర్శి పి మురళి, కార్యదర్శి హరిబందు, వైస్ సర్పంచ్ వి రామన్న, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏడేళ్ల తర్వాత పంట కాల్వల పూడికతీతలు

- రూ. 99 లక్షలతో పంట కాల్వల పూడికతీత
- భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, జూన్ 4** :ఆయకట్టు స్థిరీకరించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేయడం ద్వారా రైతులకు దన్నుగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రూ.7.99 లక్షల వ్యయంతో మండలంలోని గుడిలోవ కాలువ పూడికతీత పనులను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో కాలువల పూడికతీతకు ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయని పేర్కొన్నా రు. భీమిలి నియోజకవర్గంలో పంట కాల్వల నిర్వహణ కింద 15 పూడికతీత పనులకు రూ.99.95 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపా రు. గిడిజాల గ్రామం నీళ్ల కుండీల నుంచి మొదలై పెద్దిపాలెం దత్తప్ప చెరువు వరకు 11.50 కిలో మీటర్ల పొడవున విస్తరించి ఉన్న గుడిలోవ కాలువ 600 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుందని చెప్పారు. ఏడేళ్ల తర్వాత కాల్వ పూడికతీతలు జరుగుతున్నాయన్నారు. 57 కిలో మీటర్ల పొడవున కాల్వల పూడిక తీయడం ద్వారా 4,130 ఎకరాల ఆయ కట్టుకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ సందర్భంగా పూడికతీత పనులను గంటా పరిశీ లించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, మీసాల సత్యనారాయణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఒరవడి లో చిత్రాన్ని నిర్మించి

- యువ దర్శకులు విజయవంతం కావాలి
- ప్రొడక్షన్ నెంబర్ 3 పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 4** :సినిమా రంగంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న యువ దర్శకులు విజయవంతం కావాలని ప్రముఖ సినీ నిర్మాత, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఫ్యామిలీ ప్యాక్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణ సారథ్యంలో, ఆర్కే మీడియా హౌస్ సహ సమర్పణలో వైజాగ్ కి చెందిన యువ దర్శకుడు రత్నం రామ్ గోపాల్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3 చిత్రానికి సంబంధించిన పోస్టర్ని దక్షిణ నియో జకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ బుధవా రం నాడు ఆవిష్కరించారు. నూతన ఒరవడి లో చిత్రాన్ని నిర్మించి ఎంతోమంది యువ దర్శకు లు విజయవంతం అయ్యారని అదే కోవలో ఈ చిత్రం కూడా భారీ విజయవంతం అవుతుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. కళాకారులకు వైజాగ్ పుట్టినిల్లు అని ఇక్కడ నుంచే ఎంతోమం ది దర్శకులు సాంకేతిక నిపుణులు రచయితలు సినిమా రంగం లో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకు న్నారని అన్నారు..ఈ సందర్భంగా సినిమా బృందాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమం లో చిత్ర దర్శకుడు రత్నం రామ్ గోపాల్, ఆర్కే మీడియా హౌస్ అధినేత బి.రవి కాంత్, సీనియర్ జర్నలిస్ట్ లఖినేని బాలకృష్ణ, కవి, రచయిత సత్తివాడ శ్రీకాంత్, సహాయ దర్శకుడు నాని, రిషి తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో టిడిపి నేతల సమావేశం-టిడిపి సంస్థగత ఎన్నికల తీర్మానాలు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఏడాది పాలన విజయవంతంగా ప్రజా సుపరిపాలన జరిగిన సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను కొనియాడుతూ పలువురు మాట్లాడారు. ఈ సమావేశంలో 16 పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పార్టీ అభివృద్ధి కొరకు పలు తీర్మానాలు చేసుకున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న పార్టీ సంస్థాగత ఎన్నికలు తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తీర్మానించారు. అలాగే పాడేరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో పార్టీ నియమించిన పరిశీలకుల ద్వారా జీకే వీధి మండల 16 పంచాయితీల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో జీకే వీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని ఎన్నిక జరగాలని తీర్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 16 పంచాయతీలకు సంబంధించి సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మామిడి బాలయ్య పడల్, మాజీ ఉమ్మడి జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, సీనియర్ నాయకులు గడుతూరి అప్పారావు, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, బీసీ సెల్ నాయకులు బేరా రాజు బాబు, యూనిట్ బూత్ ఇంచార్జు మొట్టడం శరబన్న దొర, మామిడి చంటిబాబు, లకే రామారావు, సీనియర్ నాయకులు శెట్టి రామారావు, మొట్టడం రాంబాబు, కొర్ర కొండలరావు, కిల్లో గోపాల్, గడుతూరి వెంకటరావు, గుమ్మడి రాజబాబు, చిప్పాడ శాంతి బాబు, కంకిపాటి గోపాలరావు, తగ్గి సోమరాజు, గడుతూరి నాగేశ్వరరావు, మహిళా టిడిపి నాయకులు కొర్ర కృష్ణకుమారి, సిరిబాలా పద్మ, తూబెరి కుమారి, బూత్ ఇంచార్జ్ దేవరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ సద్గమయ..

విద్యార్థుల కోసం టీటీడీ వినూత్న కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. వారిలో మానవతా విలువను పెంపొందించేందుకు 'సద్గమయ' పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టనుంది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన విడుదల చేసింది.విద్యార్థుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నమైన కార్యక్రమాన్ని తీసుకురానుంది. దేశ భవిష్యత్తుకు పునాదులైన వారిలో.... హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకోసం త్వరలోనే 'సద్గమయ' అనే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది.తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఇందులో 'సద్గమయ' కార్యక్రమంపై చర్చించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారుముందుగా హెచ్ డి పీపీ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ- ఆప్యాయత- కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టీటీడీ పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# జూన్ 10 వరకు బదిలీలకు గ్రీన్ సిగ్నల్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల గడువును ప్రభుత్వడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది. జూన్ 10 నుండి ఉద్యోగులు బదిలీలపై నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది.ఉద్యోగుల బదిలీల గడువుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని విభాగాల ఉద్యోగుల బదిలీలు గడువును జూన్ 9వ తేదీ వరకు వరకు పొడిగించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసింది.మరోవైపు జూన్ 10 నుండి ఉద్యోగుల బదిలీలపై నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈలోపే అన్ని శాఖల్లో బదిలీల ప్రక్రియ పూర్తి కావాలని పేర్కొంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ విభాగాల అధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చిందినిజానికి ఏపీ ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 15 నుంచి జూన్ 2వ తేదీ వరకు బదిలీలకు ఆర్థిక శాఖ అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు మరో వారంపాటు పొడిగింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. అప్పటి వరకు బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ%ొ%. ఉత్తర్వులు ఇచ్చింది.ఇక ఈ సాధారణ బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఒకే చోట ఐదేళ్లు పూర్తి అయిన ఉద్యోగులను ఖచ్చితంగా బదిలీ చేయాలని సర్కార్ స్పష్టం చేసింది. ఈ నిబంధన మేరకు చాలా మంది ఉద్యోగులు బదిలీ కానున్నారు. పదోన్నతి పొంది ఒకే ప్రాంతంలో ఐదేళ్లు పూర్తి చేసిన వారిని కూడా ట్రాన్స్ ఫర్ కానున్నారు. ప్రస్తుతం జరిగే బదిలీల్లో%ొ%. వచ్చే ఏడాది మే 31వ తేదీలోపు రిటైర్‌మెంట్ అయ్యే ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.గిరిజన ఏరియాలో రెండేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు బదిలీల్లో ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించింది. మెడికల్ గ్రౌండ్‌లో భాగంగా ఉద్యోగుల వినతి మేరకు బదిలీ చేయనుంది. స్పౌజ్ ఉద్యోగులకు బదిలీల్లో ఒకే చోట లేదా దగ్గరి ప్రాంతాల్లో బదిలీ చేసేలా ప్రాధాన్యం కల్పించింది. ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శాల మేరకు%ొ% ప్రస్తుతం బదిలీలు జరుగుతున్నాయి.మరోవైపు కొన్ని శాఖల్లో బదిలీల ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. అర్‌అండ్ బీ డిపార్ట్ మెంట్ లో కొందరు అధికారులు%ొ% కీలక పోస్టింగ్‌ల కోసం లాబీయింగ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమకు నచ్చిన చోట పోస్టింగ్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా ఒక్క శాఖలోనే కాదు%ొ% వ్యవసాయశాఖలోనూ ఇదే మాదిరి పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో%ొ% ఉద్యోగ సంఘాలు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరాయి. ఇందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో%ొ%. జూన్ 9 వరకు గడువు పెంచారు.

# అమరావతి అభివృద్ధి కోసం రెండో దశ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి సంబంధించి భవిష్యత్ ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో అమరావతి అభివృద్ధి కోసం రెండో దశలో 40 నుంచి 45 వేల వేల ఎకరాల భూమిని సేకరించాలని భావిస్తోంది. ఈ భూమిని భూ సమీకరణ ద్వారా, భూసేకరణ ద్వారా తీసుకోవాలా అనే అంశాలను పరిశీస్తోంది. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజల అభిప్రాయాలను తీసుకునే పనిలో ఉన్నారు. అమరావతిలో కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయన్నారు మంత్రి నారాయణ. పెట్టుబడిదారులు అమరావతికి రావాలంటే 5 వేల ఎకరాలతో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ఉండాలన్నారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం 2,500 ఎకరాలు, స్పోర్ట్స్ సిటీ కోసం మరో 2,500 ఎకరాలు కేటాయించాల్సి ఉంటుందన్నారు.హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు విషయంలో చంద్రబాబు అప్పట్లో దూరదృష్టితో ఆలోచించారన్నారు. అప్పట్లోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అన్ని వేల ఎకరాలు ఎందుకు? బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు చాలదా? అని విమర్శించారన్నారు. అప్పుడు కనుక శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మించకపోతే ఇప్పుడు అక్కడికి వస్తున్న విమానాల్లో పది శాతం కూడా బేగంపేటలో దిగలేవని వ్యాఖ్యానించారు. పెట్టుబడులు రావాలంటే అంతర్జాతీయ విమానాలు దిగేలా ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందుకే అమరావతిలోనూ 5,000 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాలని ప్లాన్ చేశామన్నారు.అమరావతి పరిధిలో ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలో 26,000 ఎకరాలు, తాడికొండ నియోజకవర్గంలోని మూడు గ్రామాల్లో 12,000 ఎకరాలు భూసమీకరణ ద్వారా సేకరించడానికి రైతులు ముందుకు వచ్చారన్నారు మంత్రి నారాయణ. ఈ రెండో విడతలో రాజధాని కోసం భూములు ఇచ్చే రైతులకు మూడేళ్లల్లో మూడేళ్లలో అభివృద్ధి చేసిన స్థలాలు అప్పగిస్తామన్నారు. రాజధానిలో విద్య, వైద్య సంస్థలకు భూముల రిజిస్ట్రేషన్ ఫీజులో మినహాయింపు ఇవ్వాలని సీఆర్డీఏ నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే మూడేళ్లలో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేసిన విషయాన్ని తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తే ఏడాదికి రెండు మూడు పెద్ద ఈవెంట్లు జరుగుతాయని.. ఇలా దేశ, విదేశాల నుంచి క్రీడాకారులు, ఫ్యాన్స్ వస్తారన్నారు.. అప్పుడు హోటల్స్ కూడా ఏర్పాటవుతాయన్నారు. ఇలా ప్రభుత్వానికి పెరుగుతుంది అన్నారు. భూసమీకరణలో తీసుకున్న భూమిలో రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్డీఏకు 25 శాతమే మిగులుతాయన్నారు. ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీలకు 10,000 ఎకరాలు కావాలంటే 40,000 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు.

# కాపు నేతలకు గాలం







వంగవీటి రాధాకృష్ణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రయత్నించిందా? ఆయనకు ఆహ్వానం పంపిందా? పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. రెండు ప్రధాన సామాజిక వర్గాలతో పాటు వెనుకబడిన తరగతులు వారు సైతం టిడిపి కూటమికి జై కొట్టారు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గం సైతం సైలెంట్ అయింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పలేదు. అయితే ఇప్పుడు సామాజిక వర్గాల లెక్కలు కట్టుకొని పార్టీని బలోపేతం చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే వంగవీటి రాధాకృష్ణకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపినట్లు సమాచారం.2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా వంగవీటి రాధాకృష్ణకు ప్రత్యేక ఆహ్వానం వచ్చింది. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలుగా ఉన్న కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ మధ్యవర్తిత్వం వహించారు. వంగవీటి రాధా తో ఉన్న స్నేహంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ అందుకు వంగవీటి రాధాకృష్ణ అంగీకరించలేదు. తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో వంగవీటి రాధాకృష్ణకు నామినేటెడ్ పదవి గ్యారెంటీ అని అంతా భావించారు. అయితే ఏడాది అవుతున్నా వంగవీటి రాధాకృష్ణకు పదవి లభించలేదు. దీంతో ఆయన పార్టీలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆయనకు టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వంగవీటి రాధాకృష్ణ. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆ సమయంలో వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణను చూశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. విజయవాడ సిటీ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. 2004లో తొలిసారిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే 2009లో రాజశేఖర్ రెడ్డి వద్దని చెప్పినా రాధాకృష్ణ ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అక్కడ కూడా ఓటమి ఎదురైంది. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశించిన టికెట్ ఇవ్వకపోవడంతో టిడిపిలో చేరారు. ఆ పార్టీ ఓడిపోయిన అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇప్పుడు నామినేటెడ్ పదవి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.మొన్నటికి మొన్న టిడిపి మహానాడుజరిగిన సంగతి తెలిసిందే. అయితే మహానాడు కార్యక్రమంలో వంగవీటి రాధాకృష్ణ కనిపించలేదు. దీంతో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. పార్టీలోకి ఆహ్వానించగా ముఖం మీదే ఆయన నో చెప్పారట. ఇప్పటికే వంగవీటి రాధాకృష్ణకు చంద్రబాబు నుంచి భారీ ఆఫర్

ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. మొన్న ఆ మధ్యన రాధాకృష్ణకు అనారోగ్యం కావడంతో యువనేత లోకేష్ పరామర్శించారు కూడా. సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించుకొని మాట్లాడారు. ఆలస్యం అయినా వెయిట్ చేయాలని.. నీకు తగ్గ పదవి ఇస్తానంటూ చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. అందుకే చంద్రబాబు పై ఉన్న నమ్మకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదేపదే ఆహ్వానిస్తున్నా అటువైపు రాధాకృష్ణ చూడడం లేదు. మొత్తానికి అయితే వంగవీటి రాధాకృష్ణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం లేదన్నమాట

# బెజవాడలో భారంగా అద్దెలు

అభివృద్ధి ఉండదు.. ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు పెద్దగా ఉండవు...హైదరాబాద్ స్థాయి నగరం కూడా కాకున్నావిజయవాడ నగరంలో అద్దెలు మాత్రం ఆకాశాన్ని అంటుతాయి. గత పదేళ్లలో నగరంలో చెప్పుకోదగ్గ మార్పులేమి జరగక పోయినా అద్దెల భారం మాత్రం ఏటేటా పెరుగుతూనే ఉంది.ఏపీలో మిగిలిన నగరాలతో పోలిస్తే విజయవాడలో అద్దెల భారం అధికంగా ఉంటుంది. దీనికి 2015లో హైదరాబాద్ నుంచి పాలనా వ్యవహారాలను ఏపీకి తరలించాలనే నిర్ణయంతో విజయవాడలో అద్దెల భారం మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు, హెచ్‌ఓడీల నుంచి వేల సంఖ్యలో ఉద్యోగులు విజయవాడకు తరలి వచ్చారు. కుటుంబాలను వదిలి రాలేని వారికి ఇప్పటికీ ప్రభుత్వమే గెస్ట్ హౌస్ సదుపాయాలను కల్పించి మరీ పని చేయించుకుంటోంది.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వమే హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తోంది. వారి హోదా, ఉద్యోగాన్ని బట్టి అద్దె చెల్లింపు ఉంటోంది. అలిండియా సర్వీస్ అధికారులకు ప్రతి నెల రూ.40వేలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాడర్‌ను బట్టి సగటున రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నివాస సదుపాయం కోసం ప్రభుత్వం నుంచి భత్యం లభిస్తుంది.రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటు అవుతుందనే ప్రచారంతో రియల్ ఎస్టేట్ పెద్ద ఎత్తున నడిచింది. 2014లో విజయవాడకు అవతలి వైపు కృష్ణా తీరంలో అమరావతిని ప్రకటించారు. 2015 జూన్‌లో ఉద్యోగులు అమరావతికి తరలించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2016 జూన్ నుంచి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు మొదలైంది.హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు తరలి రావడంతో ఓ దశలో విజయవాడలో నివాస గృహాలకు కొరత కూడా ఏర్పడింది. స్కూళ్లు, కాలేజీలకు అనువైన ప్రాంతాల్లో నివాస ప్రాంతాల్లో అద్దెలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంతో సమానంతో అలవెన్సులను చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేయడంతో ఇంటి అద్దెలు పెరిగిపోయాయి. టూ బెడ్ రూమ్ ఫ్లాట్ అద్దెను కనీసం రూ.18-20వేలుగా నిర్ణయించేశారు. 3 బెడ్ రూమ్ అయితే రూ.30వేలుగా నిర్ణయించారు. ఇంట్లో ఏసీలు, ఫ్యాన్లు, చిమ్నీలు, ఇంటీరియర్ బాగున్న ఫ్లాట్లకు రూ.35-40వేలకు తక్కువగా లభించేవి కాదు. ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తుండటంతో వారిపై ఈ భారం లేదు. ప్రభుత్వ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని పెంచిన అద్దెలతో మిగిలిన వారికి శాపంగా మారింది.ఇంటి అద్దెల భారం ప్రధానంగా వేతనాలపై ఆధారపడిన మధ్య తరగతిపైనే పడింది. గత పదేళ్లలో అద్దెల భారం పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు. విజయవాడలో ఐటీ ఆధారిత పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు ఉండవు.2019లో రాజధాని నిర్మాణ పనులు నిలిచి పోవడంతో అమరావతి నిర్మాణ పనుల కోసం వచ్చిన ఇంజనీర్లు, కన్సల్టెంట్లు స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓ దశలో అద్దెల్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. కోవిడ్ మొదటి దశలో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఇది కూడా విజయవాడ పరిసర ప్రాంతాల్లో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది.కోవిడ్‌లో చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం రావడంతో అద్దెలను కొంత మేరకు తగ్గించినా అవి మెల్లగా మునుపటి స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం మళ్లీ అమరావతి పనులు ప్రారంభం కావడంతో విజయవాడతో పాటు తాడేపల్లిలో కళ్లు చెదిరేలా అద్దెలు వసూలు చేస్తున్నారు. కొత్త ఫ్లాట్లకు కనీసం రూ.25వేలు తగ్గకుండా రెంట్ వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ రంగంలో పనిచేసే వారు కనీసం నెలకు రూ. లక్ష రుపాయల వేతనం ఉంటే తప్ప అద్దెల భారాన్ని మోయలేని పరిస్థితి విజయవాడలో ఉంది.ఏపీలో ప్రధానంగా గత ఐదేళ్లలో నిర్మాణ పనులు పూర్తైన భవనాల విషయంలో అంచనాలకు మించి వ్యయాన్ని భరించాల్సి వచ్చినందునే అద్దెలు పెంచాల్సి వచ్చిందని బిల్డర్లు చెబుతున్నారు. 2020-22 మధ్య కాలంలో 30టన్నుల ఇసుక ఖరీదు రూ.50వేల వరకు ఉండేదని, భవన నిర్మాణంలో వినియోగించే స్టీల్, సిమెంట్, శానిటరీ, ఇంటీరియర్ వంటి వాటి ధరల్లో అంచనాలకు

వాస్తవానికి మధ్య 35-40శాతం తేడాలు వచ్చాయని చెబుతున్నారు.పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా వచ్చే పరిస్థితులు లేనందునే చాలా చోట్ల అద్దెలకు ఇస్తున్నట్టు బిల్డర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా బిల్డర్లు ధరల భారం వల్ల తీవ్రంగా నష్టపోయారని, అద్దెల పెరుగుదలకు ఇది కూడా కారణమని విజయవాడకు చెందిన బిల్డర్ రాజేంద్ర వివరించారు.విజయవాడ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత వాతావరణంతో ఫ్లాట్ల అమ్మకాలు కూడా వేగంగా జరగడం లేదు. ఉద్యోగులు, ఉన్నత ఆదాయ వర్గాల్లో విజయవాడలో రియల్ ఎస్టేట్ మీద పెట్టుబడులు పెట్టడంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. రాజకీయంగా ఎప్పుడు ఏమి జరుగుతుందోననే ఆందోళన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తోంది. ఐదేళ్ల తర్వాత ఏమి జరుగుతుందోననే ఆందోళన నేపథ్యంలో అమ్మకాలు, కొనుగోళ్లలో స్పీడ్ తగ్గింది.

# ఇక ఇంటినుంచే కరెంట్ బిల్లులు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఇకపై ప్రజలు కరెంట్ బిల్లుల్ని చాలా సులభంగా కట్టేయొచ్చు. విద్యుత్ బిల్లులు కట్టేందుకు విద్యుత్ శాఖ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై జస్ట్ క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చు. ఈ విధానం జూన్ నెల నుంచి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. గతంలో ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటి ద్వారా కరెంట్ బిల్లులు కట్టే విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో ప్రజలు బిల్లులు కట్టడానికి మళ్ళీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. తాజాగా ఈ సమస్యను అధిగమించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చారు.క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించే విధానం వల్ల ప్రజలకు చాలా సులువు అంటున్నారు. ఈ నెలలో జారీ చేస్తున్న విద్యుత్ బిల్లుల్లో క్యూఆర్ కోడ్ ఉంటుంది.. ఆ కోడ్‌ను ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా స్కాన్ చేయాలి. వెంటనే బిల్లు మొత్తం కనిపిస్తుంది.. వినియోగదారుడు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం పాస్‌వర్డ్ ఎంటర్ చేసి ఓకే చేస్తే బిల్లు చెల్లింపు పూర్తవుతుంది. ఈ సరికొత్త విధానం ప్రభుత్వ సర్వీసులకు వర్తించదని తెలుస్తోంది. బకాయిలు ఉన్న వినియోగదారులకు కూడా ఈ అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. అలాగే గత నెల బిల్లు చెల్లించకపోతే.. ఈ నెల బిల్లులో క్యూఆర్ కోడ్ కనిపించదంటున్నారు అధికారులు.ఈ క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు విద్యుత్ సేవలను మరింత చేరువ చేసేందుకు.. ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ సర్వీసులు మినహా అన్ని ప్రైవేటు సర్వీసులకు ఈ విధానం వర్తిస్తుంది.. బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తారు. క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించడం చాలా సులువుగా ఉందని వినియోగదారులు అంటున్నారు. ఫోన్‌పేలో డబ్బులు ఉంటే ఎప్పుడైనా బిల్లు చెల్లించవచ్చని.. దీని ద్వారా సమయం ఆదా అవుతుందంటున్నారు. బిల్లు చెల్లింపు కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం కూడా ఉండదంటున్నారు. విద్యుత్ సేవలు వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు క్యూఆర్‌కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాము అంటున్నారు అధికారులు. కరెంట్ బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగాదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద ఇకపై కరెంట్ బిల్లులు చెల్లించడం చాలా ఈజీ అయ్యింది. సింపుల్‌గా కరెంట్ బిల్లుపై ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరిపోతుంది. ఇక ఎక్కడికి వెళ్లాల్సిన పని ఉండదు.. చక్కగా ఇంట్లో కూర్చుని కరెంట్ బిల్లుల్ని ప్రతి నెలా చెల్లించొచ్చు

## ఫ్యాన్స్ వీరాభిమానం.. ఐపీఎల్ ఫైనల్ క్రేజ్‌కు పెళ్లి కూడా ఆగింది




**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం (జూన్ 3) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను చూసేందుకు దేశమంతా ఆసక్తి చూపించారు. ఇప్పటివరకు టైటిల్ లేని రెండు జట్లు ఐపీఎల్ ఫైనల్లో పోరాడడం.. అందులోనూ ఆర్సీబీ ఫైనల్ మ్యాచ్ ఆడుతుండడంతో క్రేజ్ ఆకాశాన్ని దాటేసింది. ఆర్సీబీ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరూ ఈ మ్యాచ్ ఎంతో ఉత్కంఠగా చూశారు. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ను చూడడానికి బీసీసీఐ పెద్దలతో పాటు.. ఆర్సీబీ మాజీ ఆటగాళ్లు.. మాజీ యూకే ముఖ్యమంత్రి రిషి సునక్ హాజరయ్యారు.

ఈ మ్యాచ్ కు ఉన్న క్రేజ్ ధాటికి ఏకంగా ఒక పెళ్లి కాసేపు వాయిదా పడడం ఆశ్చర్యకరంగా మారింది. ఒక పెళ్లి ఫంక్షన్ లో ఐపీఎల్ మ్యాచ్ పెట్టారు. ఆర్సీబీ ఫ్యాన్స్ ఎక్కువగా ఉండడంతో అందరూ పెళ్లి కంటే ఆర్సీబీ, పంజాబ్ జట్ల మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ చూసేందుకు ఆసక్తి చూపించారు. మ్యాచ్ క్లైమాక్స్ కు వచ్చేసరికి వధువు, వరుడు సైతం మ్యాచ్ లో లీనమైపోయారు. కొన్ని నిమిషాలు అక్కడ జరుగుతుంది పెళ్లి అని మర్చిపోయి మ్యాచ్ చూస్తూ కనిపించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మంగళవారం (జూన్ 3) అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. 17 ఏళ్లుగా ఎదురు చూసిన ట్రోఫీ 18వ ప్రయత్నంలో సాధించి తమ కప్ కళను నెరవేర్చుకున్నారు.

మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులకు పరిమితమైంది.

## పెను విషాదం.. ఆర్సీబీ గెలుపు సంబరాల్లో తొక్కిసలాట.. 11 మంది మృతి.. అసలు తొక్కిసలాటకు కారణాలేంటి..?








**హైదరాబాద్ పెన్ పవర్:** పేరుకు చిన స్వామి స్టేడియం అయినా.. పెద్దగా వచ్చిన జనంతో విజయోత్స ర్యాలీ విషాదంగా మారింది. అహ్మదాబాద్ లో ఐపీఎల్ కప్ గెలిచిన బెంగళూరు క్రికెట్ జట్టు.. స్వరాష్ట్రంలో అడుగుపెట్టిన క్షణం విషాదాన్ని నింపింది. ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీ తర్వాత బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో గ్రాండ్ సన్మానం ఏర్పాటు చేసింది కర్నాటక ప్రభుత్వం. దీంతో ఆర్సీబీ జట్టును చూసేందుకు లక్షల మంది జనం.. ర్యాలీ వెంట పరుగులు తీస్తూ.. క్రికెట్ స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం సామర్థ్యానికి మంచి ఫ్యాన్స్ రావటంతో.. స్టేడియం లోపలికి దూసుకెళ్లటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 11 మంది ఆర్సీబీ అభిమానులు చనిపోయారు. మరో 30 మంది వరకు గాయపడినట్లు సమాచారం.

పోలీస్ భద్రత ఉన్నా.. ముందస్తు ఏర్పాట్లు చేసినా.. ఊహించని విధంగా అభిమానులు రావటం.. స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు పోటీపడటం.. గోడలు ఎక్కి.. గేట్లు ఎక్కి స్టేడియంలోకి వెళ్లటానికి ప్రయత్నించటంతో గందరగోళం నెలకొంది. వచ్చినోళ్లు అందరూ కుర్రోళ్లు.. అందులోనూ క్రికెట్ పిచ్చిలో ఉన్నారు.. పోలీసులు ఎంత చెప్పినా.. మైకుల్లో అనౌన్సులు చేస్తున్నా వినలేదు.. ఎక్కడికక్కడ తోసుకుంటూ ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే.. క్రికెట్ స్టేడియం గేట్ల దగ్గర తొక్కిసలాట జరిగింది. ఇందులో పది చనిపోగా.. 30 మంది గాయపడ్డారు. ఈ తొక్కిసలాట ఘటన తర్వాత క్రికెట్ స్టేడియం గేట్లు మూసివేసి.. లాఠీఛార్జి చేసి అభిమానులను చెదరగొట్టారు. స్టేడియం వైపు ఎవరూ రావొద్దని.. ఇప్పటికే స్టేడియం ఫుల్ అయ్యిందని ప్రకటించారు

పోలీసులు. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువగా వస్తారని ముందుగానే తెలిసినా.. సరైన ఏర్పాట్లు చేయలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఆర్సీబీ విజయోత్సవ సంబరాలు బెంగళూరులో పెను విషాదానికి దారి తీయడంతో స్టేడియం ముందు హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, గాయపడి కొందరు.. ఇలా చిన స్వామి ముందు ఆర్తనాదాలు, హాహాకారాలు చేశారు. స్టేడియం లోపల మాత్రం ఆర్సీబీ గెలుపు సంబరాలు జరుగుతూనే ఉండటం గమనార్హం.

### చిన స్వామి స్టేడియం తొక్కిసలాట లేటెస్ట్ అప్డేట్స్:

బెంగళూరులో పెను విషాదంగా ఆర్సీబీ గెలుపు సంబరాలు

చిన స్వామి స్టేడియం దగ్గర తొక్కిసలాటలో 11 మంది మృతి

చనిపోయిన 11 మందిలో ఆరుగురు యువకులు, ఒక చిన్నారి, ముగ్గురు యువతులు

తొక్కిసలాట కారణంగా ఊపిరాడక 27 మంది ఆసుపత్రుల్లో చేరిక

19 మంది బౌరింగ్ హాస్పిటల్?కు, 8 మందిని విట్టల్ మాల్యా రోడ్?లోని వైదేహి ఆసుపత్రికి తరలింపు

చిన స్వామి స్టేడియానికి పోటెత్తిన ఆర్సీబీ అభిమానులు

అభిమానులను కట్టడి చేయలేకపోయిన పోలీసులు

స్టేడియం దగ్గర డ్యూటీలో 5 వేల మంది పోలీసులు.. వేలల్లో తరలివచ్చిన ఆర్సీబీ అభిమానులు

నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ



## మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే..!



బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్ట్స్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్ట్స్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది. ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. తెలుగులో అయితే సీతారామం తో ఆమె క్రేజ్ పెరిగింది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. సో రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ ని ఏర్పరచుకోవాలని చూస్తుంది. మరి అది ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.



నల్లని పూల చీరలో అనసూయ భరద్వాజ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com